పెన్ పవర్
తెలంగాణ రౌండప్

దుండిగల్ సర్కిల్ పరిధిలో 2 నివాస అనుమతులతో.. ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా..






# అక్రమ కట్టడాలపై...
# "సుప్రీంకోర్టు" కీలక ఆదేశాలు

- అనుమతులు రెసిడెన్షియల్.. నిర్మాణం కమర్షియల్ భవనాలుపై కీలక ఆదేశం..
- చట్టప్రకారం చర్యలు.. తీసుకోవచ్చన్న అత్యుత్తమ న్యాయస్థానం..
- అనధికార నిర్మాణాలు, కమర్షియల్ వినియోగాల అంశంపై అభ్యంతరాలు..

అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్న బరితెగింపు విధులకు అత్యున్నత న్యాయస్థానం చెంప పెట్టుగా ఆదేశాలు జారీచేసింది.. భారతదేశం వ్యాప్తంగా ఈ నిర్మాణ సంబంధిత వ్యవస్థలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, కీలకంగా మారాయి.. దీంతో "మున్సిపల్-హెచ్ఎండిఏ" అధికారుల తీరుపై సర్వత్రా ప్రశ్నలు లేవనెత్తుతోంది.. నిబంధనలు ఉల్లంఘించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా..! రూ. వందల కోట్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. నివాస వినియోగ అనుమతితో.. కమర్షియల్ పరమైన భవనాలు.. రెండు పర్మిషన్‌లతో ఒకటే వ్యాపార సముదాయంగా.. అక్రమ సెల్లార్‌లు, అదనపు అంతస్తులు, జీరో సెట్‌బ్యాకులు.. అనుమతుల్లో చూపిన నిబంధనలు వంద శతం ఉల్లంఘనకు పాల్పడుతుంటే..! సంబంధిత టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ బరితెగించి సహకరించే అధికారులకు ఈ సుప్రీంకోర్టు ఆదేశాలు చెంపపెట్టుగా ఉన్నాయి.. దుండిగల్, నిజాంపేట్, కొంపల్లి సిఎంసి సర్కిళ్ళ పరిధిలో, నిబంధనలు ఉల్లంఘించిన అక్రమ కట్టడాలు కొన్నింటిని మాత్రమే నిదర్శనంగా చూపుతూ..! సుప్రీంకోర్టు ఉత్తర్వుల ఆధారంగా "పెన్ పవర్" దినపత్రిక ప్రత్యేక కథనం..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 26:

## కోర్టులో కేసుందనే సాకుతో..! నిబంధనలు ఉల్లంఘిస్తే..! రక్షణ ఇవ్వదని స్పష్టత..!

- కేసు పెండింగ్‌లో ఉన్నా చర్యలు ఆపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం..
- ఆస్తి యాజమాన్య వివాదం.. భూ వినియోగ ఉల్లంఘనకు రక్షణ కల్పించదు..
- నివాస అనుమతి భవనంలో.. కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు..!
- అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారం సీజ్,కూల్చివేతలు..
- మాస్టర్ ప్లాన్, జోనింగ్ నిబంధనలను అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలి..
- నివాస ప్రాంతాల్లో అనధికార వాణిజ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..
- భూ వినియోగ వర్గీకరణ స్పష్టంగా లేని మిశ్రమ ప్రాంతాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి.
- తుది నిర్ణయం వచ్చే వరకు కొన్ని సందర్భాల్లో యథా స్థితి కొనసాగించాలి..
- ఒకే తరహా ఉల్లంఘనలకు వేర్వేరు ప్రమాణాలతో చర్యలు తీసుకోరాదు..
- అధికారుల చర్యలకు.. అక్రమ కట్టడాల ఎంపికలో.. వివక్షకు తావుండకూడదు..
- సంబంధిత ప్రాంతాల తాజా పరిస్థితులపై స్టేటస్ రిపోర్టులు సమర్పించాలని ఆదేశం..
- తదుపరి విచారణ 2026 నవంబర్ 23కు వాయిదా..!

-4లో




దుండిగల్ సర్కిల్ పరిధిలో 100 శాతం నిబంధనలు ఉల్లంఘన.. అక్రమ నిర్మాణం..

## పోక్సో కేసు నుంచి ముస్లిం పర్సనల్
# చట్టం రక్షణ కల్పించదు..
# ఢిల్లీ హైకోర్టు స్పష్టం




**హైదరాబాద్ పెన్ పవర్:** పోక్సో కేసు నుంచి ఒక నిందితుడికి ముస్లిం పర్సనల్ లా వివాహం రక్షణ కల్పించలేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. 18 ఏళ్ల లోపు యువతిని వివాహం చేసుకుని, లైంగిక చర్యకు పాల్పడిన వ్యక్తిపై పోక్సో చట్టం లేదా బీఎన్ఎస్ కింద చర్యలు తీసుకోకుండా ముస్లిం పర్సనల్ లా అడ్డుకోలేదని కోర్టు వివరించింది.

జస్టిస్ సంజీవ్ నారులా ఆధ్వర్యంలోని ఢిల్లీ హైకోర్టు బెంచ్ ఒక కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

ఒక వ్యక్తిపై బీఎన్ఎస్ సెక్షన్ 64(1), సెక్షన్ 6, పోక్సో యాక్ట్ కింద దాఖలైన కేసును కొట్టివేయాలంటూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశాడు. వ్యక్తిగత, మత పరమైన చట్టాలను ఉపయోగించి ఒక వ్యక్తిపై దాఖలైఐన పోక్సో కేసును కొట్టివేయలేమని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితుడి క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. 18 ఏళ్ల లోపు వారిని వివాహం చేసుకునేందుకు ముస్లిం పర్సనల్ లా అనుమతించినంత మాత్రాన ఆ వివాహాన్ని గుర్తించలేమని, ఆ భార్యతో జరిపై లైంగిక

-5 లో

## వచ్చే వర్షాకాలంలో కాళేశ్వరం
# బ్యారేజీల్లో నీటి నిల్వ

### నవంబరు రెండోవారంలో పునరుద్ధరణ పనులు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నవంబరు రెండో వారంలో ప్రారంభించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది వర్షాకాలానికి ముందే పనులు పూర్తిచేసి నీటిని నిల్వ చేసేందుకు సిద్ధం చేయనున్నట్లు స్పష్టంచేశారు. ఈ బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై ఉత్తమ్ తన క్యాంపు కార్యాలయంలో శనివారం శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు.

"మూడు బ్యారేజీలను పటిష్ఠం చేయడంపై దృష్టిసారించాం. వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయి. గోదావరి వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో....



గుర్తించిన లోపాలను సరిదిద్దుతాం. బ్యారేజీల పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటు లేకుండా అరికట్టేందుకు కీలకమైన పనులు చేపడతాం.

-5 లో



## లంబోదరుని సన్నిధిలో..!
# లడ్డూ వేలంపాట..!

రూ.80,116కు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న అల తిరుపతి రెడ్డి

-5లో

# అక్రమ కట్టడాలపై.. "సుప్రీంకోర్టు" కీలక ఆదేశాలు..


దుండిగల్ సర్కిల్‌లో నివాస అనుమతితో 100 శాతం నిబంధనలు ఉల్లంఘన..


దుండిగల్ సర్కిల్‌లో.. 2 పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా.. 100 శాతం నిబంధనలు ఉల్లంఘన..



దుండిగల్ సర్కిల్‌లో 100 శాతం నిబంధనలు ఉల్లంఘన..

## నివాస ప్రాంతాల్లో కమర్షియల్ కార్యకలాపాలపై దృష్టి..

హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్, జోనింగ్ నిబంధనల ప్రకారం ఒక ప్రాంతాన్ని నివాస వినియోగానికి కేటాయించినప్పుడు.. అక్కడ అనుమతులకు విరుద్ధంగా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా, అన్నదానిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది.. భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న ఉద్దేశం ఒకటైతే.. వాస్తవ వినియోగం అందుకు భిన్నంగా ఉందా అనే అంశాన్ని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని కోర్టు ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి..

**ఒక ఆస్తిపై న్యాయపరమైన వివాదం ఉండటం, ఆ ఆస్తిని చట్టబద్ధంగా అనుమతించిన భూ వినియోగానికి విరుద్ధంగా ఉపయోగించుకునే హక్కును ఇవ్వదు అన్నదే.. సుప్రీంకోర్టు తాజా ఆదేశాల ప్రధాన ఉద్దేశం.. యాజమాన్య వివాదం ఒక అంశం కాగా.. భవనం వినియోగం, నిర్మాణ అనుమతులు, జోనింగ్, మాస్టర్ ప్లాన్ నిబంధనల పాటింపు మరో అంశంగా అధికారులు పరిశీలించవచ్చని ఈ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి..**



జీడిమెట్ల డివిజన్‌లో.. ఫాక్స్ సాగర్ చారిత్రక నాలాపై అనుమతుల్లేని భారీ అక్రమ నిర్మాణం

## కేసు పెండింగ్.. చర్యలకు అడ్డంకి కాదు..!

ఆస్తిపై యాజమాన్య హక్కు స్వాధీనం, ఏ ఇతర వివాదానికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నప్పటికీ..! ఆ కేసు భూ వినియోగ నిబంధనల ఉల్లంఘనకు, రక్షణ కల్పించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఉదాహరణకు నివాస అవసరాల కోసం మాత్రమే అనుమతి ఉన్న భవనాన్ని వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నట్లు తనిఖీల్లో తేలితే, సంబంధిత చట్టాల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది.. అంటే ఒక ఆస్తిపై యాజమాన్య వివాదం వేరే అంశమైతే.. ఆ ఆస్తి ఏ ప్రయోజనం కోసం అనుమతించబడింది,. ప్రస్తుతం ఏ విధంగా వినియోగిస్తున్నారు అన్నది కీలకం.. దీనిని మరో స్వతంత్ర అంశంగా పరిగణించాల్సి ఉంటుందని కోర్టు ఆదేశాల్లో పేర్కొన్నది..

- 3 పేజి తరువాయి

ఒక ఆస్తికి సంబంధించిన యాజమాన్య హక్కులు, ఇతర వివాదాలపై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నంత మాత్రాన.. ఆ ఆస్తిని అనుమతించిన భూ వినియోగ నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న విషయంపై అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. భవనం లేదా స్థలం ఏ ప్రయోజనం కోసం అనుమతించబడిందో, అదే ఉద్దేశానికి ఉపయోగించాల్సి ఉంటుందని పేర్కొంది.. అందుకు భిన్నంగా వినియోగిస్తున్నట్లు అధికారుల పరిశీలనలో తేలితే.. అమల్లో ఉన్న చట్టాలు, ప్రణాళికా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేసింది.. జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం 2026 సెప్టెంబర్ 22న జారీ చేసిన ఉత్తర్వుల్లో ఈ అంశాలను ప్రస్తావించింది.. అనధికార నిర్మాణాలు, భవనాల వినియోగంలో మార్పులు, మాస్టర్ ప్లాన్‌ల అమలు తదితర విస్తృత అంశాలపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ మార్గదర్శకాలను సూచించింది..

## స్టేటస్ రిపోర్టులు సమర్పించాలి..

దేశంలోని వివిధ రాష్ట్రాలు, నగరాల్లో అనధికార నిర్మాణాలు, భూ వినియోగ మార్పులు, మాస్టర్ ప్లాన్‌ల అమలు తదితర అంశాలపై జరుగుతున్న విచారణలో భాగంగా.. సంబంధిత అధికారులు తమ పరిధిలోని తాజా పరిస్థితులను వివరించే స్టేటస్ రిపోర్టులను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.. తదుపరి విచారణకు ముందుగా ఈ నివేదికలను సమర్పించాలని ధర్మాసనం సూచించింది. కోర్టుకు సహకరిస్తున్న 'అమికస్ క్యూరియా' కూడా వివిధ ప్రాంతాల్లోని పరిస్థితులను సమగ్రంగా వివరించే నివేదికను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణ 2026 నవంబర్ 23కు వాయిదా వేసింది..

## అనుమతులు లేకుండా.. నిర్మాణంపైనా చర్యలు..

నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకోకుండా పూర్తిగా అనధికారికంగా భవనం లేదా ఏ ఇతర నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్ధారణ అయితే.. చట్టం నిర్దేశించిన విధానాన్ని అనుసరించి అధికారులు సీలింగ్ ప్రక్రియ, కూల్చివేతలు తదితర చర్యలు చేపట్టవచ్చని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. కేవలం అదే ఆస్తికి సంబంధించి మరో న్యాయపరమైన వివాదం కొనసాగుతోందనే కారణంతో అనధికార నిర్మాణానికి రక్షణ కల్పించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది..


నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లిలో.. అనుమతుల్లేని అక్రమ బహుళ అంతస్తులు..

## మిశ్రమ వినియోగ ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి భిన్నం..

అయితే అన్ని ప్రాంతాలు, అన్ని కేసులను ఒకే కోణంలో చూడకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒక ప్రాంతం పూర్తిగా నివాస ప్రాంతమా, పూర్తిగా వాణిజ్య ప్రాంతమా అనే విషయంలో స్పష్టమైన వర్గీకరణ లేని పరిస్థితుల్లో.. మిశ్రమ భూ వినియోగానికి సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది.ముఖ్యంగా భూ వినియోగం విషయంలోనే వివాదం కొనసాగుతున్న సందర్భాల్లో, తుది నిర్ణయం వెలువడే వరకు ప్రస్తుతం ఉన్న పరిస్థితిని అనవసరంగా మార్చకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది..

## అధికారుల చర్యల్లో వివక్షకు తావులేదు..

భూ వినియోగ నిబంధనలు, అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకునే సమయంలో అధికారులు ఎంపిక చేసుకుని, వివక్షతగా వ్యవహరించ కూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకే తరహా ఉల్లంఘనలకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు కూడా, ఒకేవిధంగా ఉండాలని కోర్టు సూచించింది.. ఒకరిపై చర్యలు తీసుకుని, అదే తరహా ఉల్లంఘనకు సంబంధించి మరొకరిపై చర్యలు తీసుకోకపోవడం సరైన విధానం కాదని పేర్కొంది.. చట్టాన్ని అమలు చేసే ప్రక్రియ, అందరికీ సమాన ప్రమాణాలను పాటించాలని ధర్మాసనం సూచించింది. అధికారుల చర్యల్లో ఎంపిక, వివక్ష ఉన్నాయన్న ఆరోపణలు వస్తే వాటిని కోర్టు పరిశీలించే అవకాశం ఉంటుందని కూడా స్పష్టం చేసింది..


కొంపల్లి సర్కిల్‌లో 100 శాతం నిబంధనలు ఉల్లంఘించిన భవనం..



నిజాంపేట్ సర్కిల్‌లో.. నిబంధనలు ఉల్లంఘించిన రుద్ర కన్‌స్ట్రక్షన్..





తిరుపతి రెడ్డి..
గణనాథుని లడ్డూ
ప్రసాదం కైవసం
చేసుకున్న భక్తుడు..

# లంబోదరుని సన్నిధిలో..!
# లడ్డూ వేలంపాట..!

## రూ.80,116కు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న అల తిరుపతి రెడ్డి..



తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 26:** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి.. తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథుని లడ్డూ ప్రసాదానికి గురువారం నిర్వహించిన వేలంపాటలో స్థానిక సిమెంట్, స్టీల్ వ్యాపారవేత్త అల తిరుపతి రెడ్డి కైవసం చేసుకున్నారు.. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు నిర్వహించిన వేలంపాటలో పాల్గొన్న అల తిరుపతి రెడ్డి లడ్డూను రూ. 80,116లకు కైవసం చేసుకున్నారు. వినాయకుడి ఆశీస్సులతో లడ్డూ ప్రసాదం తమ కుటుంబానికి దక్కడం ద
ఎంతో సంతోషంగా ఉందని ఆయన శనివారం తెలిపారు.. లంబోదరుని సన్నిధిలో జరిగిన ఈ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా, లడ్డూ ప్రసాదం తమకు దక్కడం పట్ల తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వినాయక చవితి ఉత్సవాలు ఇందిరమ్మ కాలనీలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## వచ్చే వర్షాకాలంలో కాళేశ్వరం
# బ్యారేజీల్లో నీటి నిల్వ

- మొదటి పేజి తరువాయి
జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ(ఎన్‌డీఎస్‌ఏ), ఇతర నిపుణుల కమిటీల సూచనలు, ప్రస్తుత నిర్మాణాలపై అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాం. అన్నింటినీ పరిశీలించి పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించాం.

**సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్**

ప్రతిపాదిత డిజైన్లను పుణెలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం(సీడబ్ల్యూపీఆర్‌ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నాం. గోదావరిలో వివిధ స్థాయుల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుంది... ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయి.. తదితరాలను ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. ఖరారు చేసిన డిజైన్లను అక్టోబరు 5న దిల్లీలోని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఎదుట ఉంచుతాం" అని ఉత్తమ్ తెలిపారు. సీడబ్ల్యూసీ నిపుణుల కమిటీ.. పునరావాస డిజైన్లకు తగిన సూచనలు, సిఫార్సులు చేయడంతోపాటు సాంకేతిక అనుమతులు జారీ చేస్తుందని మంత్రి తెలిపారు. ఆ వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# పోక్సో కేసు నుంచి ముస్లిం పర్సనల్ చట్టం రక్షణ కల్పించదు..

- మొదటి పేజి తరువాయి
చర్యను పోక్సో నుంచి రక్షణ కల్పించలేమని కోర్టు తెలిపింది.

**భర్తకు 28.. భార్యకు 16**

ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. 16 ఏళ్ల 3 నెలల వయసున్న ఒక బాలికను 28 ఏళ్ల ఒక యువకుడు వివాహం చేసుకున్నాడు. వారి కలిసి ఉంటున్నారు. వారి కాపురం ఫలితంగా భార్య కొంతకాలానికి గర్భం దాల్చింది. దీంతో గర్భధారణ పరీక్షల కోసం ఆ బాలిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లింది. దీంతో ఆస్పత్రి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. వైద్యులు వారికి ఉన్న నిబంధనల ప్రకారం ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా పోలీసులు బాలిక భర్తపై పోక్సో సహా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

దీంతో బెయిల్ కోరుతూ ఆ భర్త కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ సందర్భంగా గర్భ దాల్చిన మైనర్ భార్య తన భర్తకు మద్దతుగా నిలిచింది. తన ఇష్టపూర్వకంగానే పెళ్లి చేసుకున్నానని, ఇష్టంతోనే గర్భం దాల్చానని చెప్పింది. ఈ విషయంలో ఎవరి బలవంతం లేదని కోర్టుకు తెలిపింది. తమ చట్టాల ప్రకారం ఇది చెల్లుబాటు అవుతుందని వాదించింది. దీంతో తన భర్తకు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరింది. అయితే, దీనికి కోర్టు నిరాకరించింది. 18 ఏళ్ల లోపు యువతిని వివాహం చేసుకున్నా, ఆ తర్వాత లైంగిక చర్యకు పాల్పడి గర్భం దాల్చేందుకు కారణమైతే భర్త అయినా, ఎవరైనా సరే చట్ట ప్రకారం శిక్షార్హులే అని కోర్టు తెలిపింది. ఇతర చట్టాలు దీన్నుంచి రక్షణ కల్పించలేవని వ్యాఖ్యానించింది. నిందితుడి బెయిల్ పిటిషన్, క్వాష్ పిటిషన్‌ను కొట్టేసింది.

# దసరాకి మెట్రో స్వాధీనం



**హైదరాబాద్ పెన్ పవర్:** : దసరా నాటికి మెట్రో రైలు మొదటిదశ స్వాధీనం చేసుకునేలా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం విధించింది. కేంద్ర ప్రభుత్వం సూచించినట్లుగా మెట్రో ఈ బాధ్యతను ఎస్‌బీఐ క్యాప్స్‌కు ఇదివరకే అప్పగించింది. ఈ సంస్థ ముంబయి, గుజరాత్ గిఫ్ట్‌సిటీలోని బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కానీ బ్యాంకులు చెప్పే వడ్డీయే అసలు సమస్యగా ఉంది. మెట్రోరైలును స్వాధీనం చేసుకోవాలంటే.. బ్యాంకుల నుంచి ఎల్ అండ్ టీ తీసుకున్న రూ. 13,600 కోట్ల రుణాలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ రుణాలపై సగటున ఏడెనిమిది శాతం దాకా వడ్డీ ఉన్నందున అంతకంటే తక్కువకే రుణాలు పొందగలిగితే భారం తగ్గుతుంది.

ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) వడ్డీరేటు 4 శాతం లోపే ఇచ్చేందుకు ముందుకొచ్చినా ఆఖరి నిమిషంలో రుణం ఆగిపోయింది. ఆ సంస్థ కొంత మొత్తం జపాన్ యెన్‌ల రూపంలో, మరికొంత మొత్తం రూపాయల్లో ఇచ్చేందుకు అప్పట్లో అంగీకరించింది. దీనివల్ల రెండూ కలిపి సగటు వడ్డీరేటు 4% లోపే ఉంటుంది. ఇదే తరహాలో తక్కువ వడ్డీకి అప్పులిచ్చే బ్యాంకుల కోసం ఎస్‌బీఐ క్యాప్స్ ప్రయత్నిస్తోంది. తాజాగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చినా వడ్డీరేటు 7 శాతానికి పైనే చెబుతోంది.రుణ సమీకరణ యత్నాలు ఫలించకపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలేమిటని ప్రభుత్వం పరిశీలిస్తోంది. హెచ్ఎండీఏ నుంచి నిధులు సమకూర్చేందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తోంది. ఐఆర్‌ఎఫ్‌సీ రుణం కోసం కూడా ప్రయత్నాలు కొనసాగిస్తోంది. గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం రుణాలు విడుదల చేయాలని మెట్రో అధికారులు ఎప్పటికప్పుడు లేఖలు రాస్తూనే ఉన్నారు.

## గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జనగామలో శనివారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం, మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాలకు హాజరవడంతోపాటు రూ. 45 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రిస్టన్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నామన్నారు. తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, దసరా నాటికి 2.18 లక్షల ఇళ్లు పూర్తవుతాయన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి రూ. 72 వేలు ఇచ్చేదాకా ఎదురు చూడకుండా 40 వేల ఇళ్లకు తుది బిల్లు ఇచ్చామని, మరో 1.80 లక్షల ఇళ్లకు ఇస్తామని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున 2.50 లక్షల ఇళ్లు కేటాయించామని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు సేకరించిన భూమిలో పంపిణీ కాని ప్లాట్లు అందించడంతోపాటు.. వాటిలోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి




రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ నియోజకవర్గం అన్న తేడా లేకుండా అర్హులందరికీ ఈ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఎంపీ చామల, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ బన్సాల్ ఫిర్ ఆగయా...

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 పెన్ పవర్:** తెలంగాణ బీజేపీ రాజకీయాల్లో అధిష్టానం కీలక అడుగు వేసింది. రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ వ్యూహకర్త సునీల్ బన్సల్‌నే మళ్లీ నియమిస్తూ, ఆయనకు సహకారంగా ఇద్దరు సహఇన్‌ఛార్జులను కూడా రంగాంలోకి దించింది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఏకంగా 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే కాకుండా, దాదాపు 35 శాతానికి పైగా ఓట్ షేర్ సాధించి కమలదళం చరిత్రసృష్టించిన విషయం తెలిసిందే. ఈ గెలుపు ఇచ్చిన ఊపుతో, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనన్న భావనను ప్రజల్లో బలంగా నాటడమే ప్రాథమిక లక్ష్యంగా బన్సల్ నాయకత్వంలోకొత్త టీమ్ రంగంలోకి దిగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వరుస పరాజయాలు, నాయకులవలసలు, అంతర్గత సంక్షోభంతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సొంత కేడర్‌ను కాపాడుకునేందుకు ఆ పార్టీ గులాబీ అధినేతలు ఆపసోపాలు పడుతున్నారు. ఈ రాజకీయ శూన్యతనుపూర్తిగా వాడుకుని, బీఆర్ఎస్ ఆక్రమించి ఉన్న ద్వితీయ స్థానాన్ని తమ వశం చేసుకోవడం బన్సల్ టీమ్ ముందున్న అత్యంత ప్రధానమైన టాస్క్. తెలంగాణలో రాజకీయ పోరును ఇకపై కాంగ్రెస్ VSబీజేపీ గా మార్చడమే వారి అసలైన వ్యూహం. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి విజయతీరాలకు చేర్చడంలో సునీల్ బన్సల్ పాత్ర అత్యంత కీలకం. బూత్ స్థాయి నెట్‌వర్క్‌నిర్వహణలో మరియు ఆర్గనైజేషనల్ ప్లానింగ్‌లో ఆయన దిట్ట. గ్రౌండ్ లెవల్ పట్టును పెంచేందుకు ఆయన సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేస్తేనే,రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఏర్పడుతుందని కమలనాథులు భావిస్తున్నారు.అయితే బన్సల్ ముందున్న బాట అంత సులువేమీ కాదు. పార్లమెంట్ఎన్నికల నాటి ప్రధాని మోదీ హవా, స్థానిక ఎన్నికలు లేదా అసెంబ్లీ పోరులో ఒకేలా పనిచేయదు. పైగా క్షేత్రస్థాయిలో బీజేపీకి బలమైన క్లస్టర్ నాయకత్వం ఉన్నప్పటికీ, వివిధ జిల్లాల్లో పార్టీ విభేదాలు, ముఠాతత్వాలు ఇంకా సవాలుగానే ఉన్నాయి. సీనియర్లు, కొత్తగా చేరిన నేతల మధ్య సమన్వయం కుదర్చడం, పార్టీ ఐక్యతను చాటడం బన్సల్ ఇద్దరు సహ ఇన్‌ఛార్జులతో కలిసి అధిగమించాల్సిన అతిపెద్దపరిమితి. బీజేపీకి రాబోయే ఒక సంవత్సరం అత్యంత కీలకమైన టైమ్ విండో. వచ్చే ఏడాది కాలంలో పార్టీ తన శ్రేణులను ఏకీకృతం చేసి, నిరసనలతో ప్రజల్లో ఉంటూ పుంజుకోకపోతే, తెలంగాణ రేసులోనిలవడం కష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు, పాలనా విధానాలను గట్టిగా ప్రశ్నిస్తూనే, బీఆర్ఎస్ స్పేస్‌ను సొంతం చేసుకోగలిగితేనే బీజేపీకి భవిష్యత్తు ఉంటుంది. లేనిపక్షంలో మళ్లీ ప్రాంతీయసమీకరణాలు పుంజుకునే అవకాశం ఉంటుంది.బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్‌కు డెరెక్ట్ టార్గెట్ బీజేపీనే అని బీజేపీ కేడర్ ట్రెండ్ చేస్తుంటే, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వేరు, లోకల్ బాడీ ఎన్నికలఫలితాలు వేరని ప్రత్యర్థి పార్టీలు కౌంటర్ ఇస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ, సునీల్ బన్సల్ రీ-ఎంట్రీతో తెలంగాణ బీజేపీకి సరికొత్త పొలిటికల్ బూస్టర్ డోస్ లభించిందనడంలో సందేహం లేదు. కానీ బీజేపీనాయకులు ఎంత మేర ఉపయోగించుకుంటారన్నదే కీలకం.

## ఫామ్ హౌస్ ఫైల్స్...

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య ఫామ్‌హౌస్‌లు, అక్రమాస్తుల రగడ తీవ్ర స్థాయికి చేరింది. తెలంగాణ ఉద్యమానికి ముందు సాధారణ మధ్యతరగతి జీవితాలు గడిపినబిఆర్ఎస్ ముఖ్య నేతలు, పదేళ్ల అధికారంలో విపరీతంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఫామ్‌హౌస్ ఫైల్స్ పేరిట క్షేత్రస్థాయి యాత్రలు చేపట్టారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నజాన్వాడ, అజీజ్ నగర్, శంషాబాద్ ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల వద్దకు వెళ్లి మీడియా ముందు బిఆర్ఎస్ నేతల ఆస్తుల వివరాలను ఎండగట్టడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది.ఈ యాత్రల ప్రధానఉద్దేశం ప్రజల్లో ఒక బలమైన రాజకీయ విధానాన్ని బదిలీ చేయడమే. ఉద్యమ సమయంలో మామూలు చెప్పులతో తిరిగిన నాయకులు అధికారంలోకి వచ్చాక వేల కోట్ల ఆస్తులు, విలాసవంతమైన విల్లాలుఎలా సంపాదించారనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ వ్యూహం. ముఖ్యంగా ఎలక్షన్ అఫిడవిట్లలో వారు చూపించిన ఆస్తులకు, బయట కనిపిస్తున్న విలాసవంతమైన జీవితాలకు పొంతనలేదంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇది సాధారణ పౌరుల్లో సహజంగానే పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది.ఇక్కడే ఒక పెద్ద ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా.. కేవలం మీడియా పర్యటనలకే పరిమితం కావడం వెనుక అంతరార్థం ఏమిటి? ఇవన్నీ అక్రమాస్తులే అనిప్రభుత్వం గట్టిగా నమ్మినప్పుడు, ఆ వివరాలన్నింటినీ అధికారికంగా బయటపెట్టి, ఏ సంవత్సరంలో కొనుగోలు చేశారు, నిధుల మూలాలు ఏంటి అనే దానిపై సమగ్రమైన విచారణ ఎందుకు జరిపించడంలేదు? ఒక ప్రత్యేక విచారణ కమిటీని లేదా సీఐడీ , విజిలెన్స్ విచారణను ఆదేశిస్తే నిజానిజాలు స్పష్టంగా బయటకు వస్తాయి కదా అనేది ప్రధాన సందేహం. శాసనసభ రికార్డులు, భూ రిజిస్ట్రేషన్ వివరాలు,ల్యాండ్ సీలింగ్, +జీవో 111 నిబంధనల ఉల్లంఘనలు వంటి సాంకేతిక ఆధారాలన్నీ ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయి. విచారణ చేపడితే అక్రమాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకునే లేదా ఆస్తులను జప్తుచేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. కానీ, ఆ దిశగా లీగల్ ప్రాసెస్ ప్రారంభించకుండా కేవలం నాయకులు గేట్ల ముందుకు వెళ్లి ప్రెస్ మీట్లు పెట్టడం వల్ల ఇది చట్టపరమైన పోరాటం కంటే రాజకీయ ప్రచారానికేఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది.మరోవైపు బిఆర్ఎస్ నేతలు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తమ ఆస్తుల వివరాలన్నీ క్రమం తప్పకుండా ఆదాయపన్ను శాఖ కు, ఎన్నికలకమిషన్‌కు అఫిడవిట్ల రూపంలో సమర్పించామని, అన్నీ పారదర్శకమైనవని వాదిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ ఫామ్‌హౌస్ డ్రామాలు ఆడుతోందని, ధైర్యముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఆర్ఎస్ సవాల్ విసురుతోంది. న్యాయపరంగా అక్రమాస్తులను నిరూపించడం సుదీర్ఘమైన ప్రక్రియ. కేవలం ఫామ్‌హౌస్ ఉంది అనగానే అదిఅక్రమాస్తి అయిపోదు. నిధుల మళ్లింపు లేదా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిరూపించాల్సి ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన సంక్లిష్టతల కంటే, ప్రజా కోర్టులో బిఆర్ఎస్ నేతల నైతికతను దెబ్బతీయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఏది ఏమైనా, ఆరోపణలు మీడియాకు పరిమితం కాకుండా అధికారిక విచారణల స్థాయికి వెళ్తేనే ఈ ఫామ్‌హౌస్ లొల్లి కి ఒక ముగింపు దొరుకుతుందని తెలంగాణ ప్రజల భావన.

## ఖైరతాబాద్ చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు పడడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇది అధికారకాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. జీహెచ్ఎంసీ పరిధిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది సరికొత్త రాజకీయ అవకాశాన్ని ఇస్తోంది.2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచినదానం నాగేందర్, ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే ఫిరాయింపుల చట్టం వల్ల ఆయన తన ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఈనియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నిక కేవలం ఒక స్థానానికి పరిమితం కాలేదు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, అలాగే బీఆర్ఎస్ బలమైన పునాదులనుదెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు ఇది పెద్ద అవకాశంగా చెప్పవచ్చు.ఖైరతాబాద్ ఉపఎన్నికలో దానం నాగేందర్ మరోసారి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒకవేళ ఆయన గెలిస్తే, కేబినెట్ విస్తరణలోఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రెండు ప్రయోజనాలను కల్పించే అవకాశం ఉంది. ఒకటి.. హైదరాబాద్ నగరానికి రాష్ట్ర మంత్రివర్గంలోబలమైన ప్రాతినిధ్యం లభిస్తుంది. రెండు.. మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ప్రస్తుతం కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదు. కొండాసురేఖ తొలగింపు తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యతను పూడ్చడానికి ఈ పరిణామం ఉపయోగపడవచ్చు.మరోవైపు ఈ ఉపఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పెద్ద పరీక్షగా నిలవనుంది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నగరంలో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. ఆ తర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్,, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. అయినా..
హైదరాబాద్ రాజకీయాలపై పట్టు సాధించాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది.మరోవైపు.. గతంలో బీఆర్ఎస్‌తో ఎన్నికల అవగాహన కలిగి ఉన్న మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు
అంశాల్లో సమర్థిస్తోంది. ఈ మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య.. ఖైరతాబాద్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుంది.. అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ.. ఖైరతాబాద్
ఉపఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలకడం ఖాయం.

# ఇక కౌశిక్ రెడ్డి వంతు

**కరీంనగర్ సెప్టెంబర్ 26 పెన్ పవర్:**
పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అస్త్రంగా చేసుకుని సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయించడంలో బీఆర్ఎస్ అధిష్ఠానం విజయం సాధించింది. ఇప్పటికి బీఆర్ఎస్ అధికారికంగా మూడు సీట్లను కోల్పోయింది. ఇద్దరు ఎమ్మెల్యేలు చనిపోయారు. మూడో ఎమ్మెల్యే అనర్హతకు గురయ్యారు. మరో ఎమ్మెల్యేను కూడా తగ్గించేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా అనర్హత అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. ఒకే దెబ్బకు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు తీసుకొచ్చి బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టాలన్నది రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్లాన్‌గా కనిపిస్తోంది.శాసనసభ సమావేశాల్లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను కాంగ్రెస్‌ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే శాసనసభ ప్రివిలేజ్ కమిటీ విచారణను ముమ్మరం చేసింది. సభా మర్యాదలు ఉల్లంఘించడం, అసెంబ్లీ సాక్షిగా తోటి సభ్యుడిని అవమానించేలా ప్రవర్తించడంపై కమిటీ నివేదికను సిద్ధం చేస్తోంది. ప్రివిలేజ్ కమిటీ ఇచ్చే సిఫారసుల ఆధారంగా కౌశిక్ రెడ్డిపై శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు లైన్ క్లియర్ అవుతోంది. సభా నియమావళి, శాసనసభ అంతర్గత క్రమశిక్షణ వ్యవహారాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 212 ప్రకారం కోర్టులు నేరుగా జోక్యం చేసుకోలేవన్నది న్యాయ నిపుణుల స్పష్టమైన అభిప్రాయం.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ సరిగ్గా ఇలాంటి సంప్రదాయమే నడిచింది. ఉమ్మడి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో హెడ్‌ఫోన్స్ విసిరేశారన్న కారణంతో కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలను రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. న్యాయస్థానాలు సైతం శాసనసభాపతి నిర్ణయాధికారాల పరిధిని పరిగణనలోకి



తీసుకుంటూ తీర్పులు ఇచ్చాయి. ఇప్పుడు అదే అస్త్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరగేసి ప్రయోగించేందుకు పూర్తి కసరత్తు చేస్తోంది. దానం నాగేందర్ కేసులో టెన్త్ షెడ్యూల్ నిబంధనలతో కోర్టుల ద్వారా బీఆర్ఎస్ ముందడుగు వేస్తే, కౌశిక్ రెడ్డి విషయంలో అసెంబ్లీ విశేషాధికారాల కమిటీ నివేదిక ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పగను తీర్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది.ఒకవేళ కౌశిక్ రెడ్డిపై అనర్హత వేటు పడితే.. తెలంగాణలో కేవలం ఖైరతాబాద్ మాత్రమే కాకుండా హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఒకవైపు హైదరాబాద్ నగరంలో దానంపై వచ్చిన తీర్పును రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తెలియక బీఆర్ఎస్ తలమునకలవుతుండగా, మరోవైపు కరీంనగర్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజూరాబాద్ స్థానంలోనూ ఉపఎన్నికకు వెళ్లాల్సి రావడం గులాబీ పార్టీకి శరాఘాతమే అవుతుంది. దూకుడు ప్రదర్శిస్తున్న కౌశిక్ రెడ్డిని కట్టడి చేయడంతో పాటు, ఆ స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుని బీఆర్ఎస్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అంతిమంగా, దానంపై వేటు వేయించి సంబరపడేలోపే.. హుజూరాబాద్ రూపంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ డబుల్ షాక్ ఇవ్వడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# 104 నియోజకవర్గాల్లో పావు వంతు ఓట్లు గల్లంతు

**వరంగల్, సెప్టెంబర్ 26 పెన్ పవర్:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. దేశ భవిష్యత్తును, నాయకుల గెలుపోటములను నిర్ణయించేది ఓటు హక్కే. అయితే ఇటీవల తెలంగాణలో ఓట్ల గల్లంతు అంశం తీవ్రచర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సమూల ప్రక్షాళన కోసం సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం రాష్ట్రంలోని మెజారిటీ నియోజకవర్గాల్లో ఓటర్లజాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు మాయమవడం ఎన్నికల ప్రక్రియపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.తెలంగాణలోని దాదాపు 104 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికలతో పోలిస్తే... ప్రతి నాలుగు ఓట్లలోఒక ఓటు గల్లంతయ్యే ప్రమాదం కనిపిస్తోంది. గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చిన వారు, మరణించిన వారు, ఒకటికి మించి ఓట్లు ఉన్నవారు... అనే నిబంధనల కింద ఈ పేర్లను గుర్తించినట్లుతెలుస్తోంది. ఈ తొలగింపు ప్రక్రియలో కేవలం సాంకేతిక లోపాలు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారుల తీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. మరణించిన వారిగా చూపిన కేసుల్లో అత్యధిక శాతం మంది ఇతర కారణాల వల్ల తొలగించబడినవారే కావడం గమనార్హం.ఈ ఓట్ల గల్లంతు జాబితాలో మహిళల పేర్లు గణనీయంగా ఉండటం మరో కీలక పరిణామం. తొలగించబడిన ఓట్లలో సగానికి
పైగా మహిళలవే ఉండగా, వారిలోనూ వివాహం తర్వాత నివాసాలు మారిన వారు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.
అలాగే, వివిధ వయసుల వారూ ఈ సమస్యనుఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఉన్నత చదువుల నిమిత్తం లేదా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారి పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయి.మరోవైపు మైనారిటీ ఓటర్ల
తొలగింపు అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కొన్ని నియోజకవర్గాల్లో జనాభా నిష్పత్తితో పోలిస్తే, ఆ వర్గానికి చెందిన పేర్లు తొలగింపు జాబితాలో కొద్దిగా ఎక్కువగా ఉండటం గమనించదగ్గ
విషయం. అయితే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మతం ఆధారంగా ఓటర్ల జాబితా తయారీ జరగదని, కేవలం పేర్ల ఆధారంగానే అంచనా వేస్తారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.కొన్ని నిర్దిష్ట పోలింగ్
బూత్‌లలో అత్యధిక సంఖ్యలో ఓట్లు తొలగించబడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో ఓట్లు అన్ ట్రేసబుల్ గా గుర్తించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి
అధికారులు ఇంటింటికీ తిరిగి సరైన విచారణ జరపకపోవడం, లేదా ఓటర్లు అందుబాటులో లేనప్పుడు సరైన సమాచారం సేకరించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దీనికి ప్రధాన కారణమనివిశ్లేషకులు భావిస్తున్నారుఓటరు జాబితా రూపకల్పన అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. కానీ, ఈ తరహా భారీ ఎత్తున ఓట్ల గల్లంతు ప్రజల ఓటు హక్కును కాలరాసే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య బద్ధమైన
ఎన్నికల్లో ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనను మరింత
పకడ్బందీగా చేయాలి. పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి అధికారులకు సరైన శిక్షణ ఇవ్వడం, ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనప్పుడు వారికి తగిన సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టాలి.
అప్పుడే ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం బలపడుతుంది, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లుతుంది.

# 22ఏ భూములు
# 1.41 లక్షల ఆస్తులకు విముక్తి




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 పెన్ పవర్:**
ఏళ్ల పాటు లక్షలాది మంది మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిషేధిత భూముల 22ఏ చిక్కుముడికి తెలంగాణ ప్రభుత్వం విముక్తి కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలం నుంచి22ఏ జాబితాలో కొనసాగుతున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లకు విముక్తి కల్పిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16న శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు.. తాజాగా ఉత్తర్వులుఅమల్లోకి వచ్చింది. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, వివేక్‌లు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీ అనంతరం రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్..22ఏ భూములపై కీలక ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్‌తోపాటు పలుజిల్లాల్లో సుమారు 300 కాలనీల్లోని 1.41 లక్షల ఇళ్లు, ప్లాట్లకు ఈ ఉత్తర్వులతో ఉపశమనం లభించనుంది. కేవలం రంగారెడ్డి జిల్లాలోనే 44, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 65 కాలనీలు ఈ
జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కోర్టు కేసుల తీర్పులు, భూముల వేలం, క్రమబద్ధీకరణల అనంతరం ఏర్పడిన కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్న వారి వివరాలు ఆన్‌లైన్ రికార్డుల్లో అప్‌డేట్‌కాకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాలతో గత ఏడాది 22ఏ జాబితాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినప్పుడు కొన్ని నివాసిత ప్రాంతాలు కూడా పొరపాటున ఇందులో చేర్చారు. ఫలితంగారిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు.జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ స్థానిక సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొంది అభివృద్ధి చేసిన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు
22ఏ జాబితా నుంచి తొలగిస్తారు. దరఖాస్తుదారులు ప్రభుత్వ సంస్థల నుంచి చెల్లుబాటు అయ్యే లేఅవుట్, భవనం లేదా అపార్ట్‌మెంట్ నిర్మాణ అనుమతి పత్రాలను సమర్పించాలి.అనుమతుల అనంతరంరిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏదో ఒక లింక్ డాక్యుమెంట్‌ను చూపించాల్సి ఉంటుంది.ఏవైనా ప్రత్యేక సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు.పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు మాత్రం ఆయాన్యాయస్థానాల తుది తీర్పులకు లోబడిఉంటాయి.దశాబ్దాలుగా ప్రజలను వేధిస్తున్న ఈ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించినట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని,ఇప్పటికే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కాలనీల క్రమబద్ధీకరణకు జీవో 118, సింగరేణి కార్మికుల కోసం జీవో 76 జారీ చేశామని గుర్తుచేశారు. భూమి స్వభావం, రికార్డులను పరిశీలించి ప్రజలకు ఎలాంటిఇబ్బంది లేకుండా పరిష్కారం చూపిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కమ్యూనిస్టులతో దోస్తీ.. జగన్ ప్లాన్ అదేనా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడూ లేని విధంగా ఊహించని పరిణామాలు తెరపైకి వస్తున్నాయి. మొన్నటి వరకు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకున్న శత్రు శిబిరాలు, ఇప్పుడు ఒక్కతాటిపైకి వచ్చే సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహారశైలిలో వస్తున్న ఈ అనూహ్య మార్పులు రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేస్తున్నాయి. ఇంతకాలం కమ్యూనిస్టు పార్టీలను, ముఖ్యంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను తీవ్రంగా వ్యతిరేకించిన జగన్, ఇప్పుడు అదే వర్గంతో సాగిస్తున్న మంతనాలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

గతంలో ఎన్నడూ లేని విధంగా సీపీఐ నేతలు నేరుగా తాడేపల్లికి వెళ్లి జగన్‌ను కలవడం, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ఈ నెల 26న విజయవాడలో నిర్వహించబోయే తమ రౌండ్ టేబిల్ సమావేశానికి ఆహ్వానించడం కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే కాదనేది స్పష్టమవుతోంది. ఈ పొత్తుల పరతంత్ర వెనుక జాతీయ స్థాయి 'ఇండియా' కూటమి పెద్దల వ్యూహం ఉందన్న వాదన బలపడుతోంది. ఏపీలో ఒంటరి పోరాటం చేస్తున్న తమ పార్టీకి జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడంతో పాటు, కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి వైపు జగన్‌ను ఆకర్షించేలా కమ్యూనిస్టులను మధ్యవర్తులుగా మారుస్తున్నారనే చర్చ జరుగుతోంది.

మరోవైపు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో ఇప్పటివరకు సత్సంబంధాలు కొనసాగించిన జగన్.. ఇప్పుడు తన వ్యూహాన్ని పూర్తిగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక, తనపై ఉన్న కేసుల విచారణను, ఈడీ దూకుడును తట్టుకోవడానికి ఆయన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. అయితే ఇప్పుడు కమ్యూనిస్టులతో చేతులు కలపడం ద్వారా ఢిల్లీ పెద్దలకు ఒక బలమైన సంకేతం పంపుతున్నారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. అవసరమైతే కాంగ్రెస్ కూటూమితో జతకట్టడానికి కూడా వెనుకాడబోమనే సంకేతాలు పంపి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చే రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ వ్యూహానికి జగన్ తెరతీశారా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

ఏదేమైనప్పటికీ, ఈ రాజకీయ మార్పులు కేవలం స్వల్పకాలిక ప్రయోజనాలకే పరిమితం కాకపోవచ్చు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీతో ఉన్న తీవ్ర విభజనల మచ్చను, సిద్ధాంత వైరుధ్యాలను పక్కనపెట్టి జగన్ వేస్తున్న ఈ అడుగులు భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో చూడాలి. ప్రస్తుతానికి బీజేపీని అప్రమత్తం చేయడానికి, జాతీయ స్థాయిలో తన ఉనికిని చాటుకోవడానికి కమ్యూనిస్టులను జగన్ ఒక ఆయుధంగా వాడుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ఈ కొత్త దోస్తీ కేవలం తాత్కాలిక రాజకీయామా లేక రాబోయే ఎన్నికల నాటికి మహా కూటమికి పునాదా అన్నది కాలమే నిర్ణయించాలి.

# రాప్తాడు స్థానిక ఎన్నికల్లో వైసీపీ పట్టెంత.. ?




**హైదరాబాద్ పెన్ పవర్:** అనంతపురంజిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఒకప్పుడు వైసీపీ ప్రభావం ఉన్నా.. ఇప్పుడు దాదాపు కనుమరుగైందన్న వాదన వినిపిస్తోంది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాప్తాడు మండల పరిషత్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. రాప్తాడు మండల పరిషత్‌కు సంబంధించిన స్థానిక ఎన్నికల ఫలితాలను గమనిస్తే.. రాప్తాడు మండల పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గం పరిధిలో మొత్తం 11 స్థానాలు ఉన్నాయి. వీటిలో వైసీపీ ఏకంగా 9 స్థానాలను గెలుచుకుంది. ఎన్నికైన ఈ 11 మంది సభ్యులలో ఏడుగురు మహిళలు కావడం విశేషం. ఇదిలా ఉంటే, 2024 లో జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం రాప్తాడు నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత విజయం సాధించగా, వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రాంతంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా గత వైభవాన్ని తిరిగి సాధించేందుకు.. తోపుదుర్తి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే మండలాల స్థాయిలో రాజకీయాల వేగం పెంచారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. రాప్తాడు మండలం రాజకీయ బలాబలాలు: నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడులో టీడీపీ కేడర్ బలంగా పుంజుకుంది. ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ ఇక్కడ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. మరోవైపు, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ వర్గం రైతుల విద్యుత్ సమస్యలపై నిరసనలు తెలుపుతూ కేడర్‌ను కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. రామగిరి: పరిటాల కుటుంబానికి రామగిరి ఒకప్పుడు అత్యంత బలమైన కోట. అయితే, గత కొన్నేళ్లుగా ఇక్కడ తోపుదుర్తి వర్గం కూడా గట్టి పోటీ ఇస్తోంది. ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే.. ఇరువర్గాల మధ్య తరచూ స్థానిక వివాదాలు, సవాళ్లు ప్రతిసవాళ్లతో రాజకీయ వాతావరణం ఎప్పుడూ వేడెక్కి ఉంటోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నాయకుల పట్టు ఇక్కడ మళ్లీ పెరిగింది. కనగానపల్లి: ఈ మండలంలో గ్రామ స్థాయి రాజకీయాలు చాలా చురుగ్గా ఉంటాయి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచిన పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఆత్మకూరు: ఈ మండలంలో విద్యా, మౌలిక వసతుల కల్పన వంటి స్థానిక సమస్యలపై ఇక్కడ రాజకీయం నడుస్తోంది. ప్రభుత్వ నిధులతో ఇక్కడి పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి టీడీపీ ప్రాధాన్యత ఇస్తుండగా, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ స్థానిక రైతాంగ సమస్యలపై గళమెత్తుతోంది. చెన్నేకొత్తపల్లి: ఈ మండలంలో ఫ్యాక్షన్ ఛాయలు, పాత రాజకీయ కక్షలు అంతర్గతంగా ప్రభావం చూపుతుంటాయి. దీంతో స్థానిక ఎన్నికల్లోనూ ఈ ప్రభావం పడే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే.. మొత్తంగా రాప్తాడులో టీడీపీ తన సత్తాను మరోసారి నిరూపించుకునే ప్రయత్నం చేస్తుండగా.. వైసీపీ నేత తోపుదుర్తి తన ప్రతిష్ఠను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు తీసుకుంటున్న జనసేన

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 26 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేనపార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, కూటమి భాగస్వామ్య పక్షాలతో పక్కా సమన్వయం కోసం ఐదుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏర్పాటు చేశారు. ఎన్నికల వేళ గ్రౌండ్ లెవెల్‌లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారుఈ కొత్త కమిటీ ఇప్పటికే జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉన్న 14 మంది సభ్యుల ప్రధాన కమిటీతో కలిసి సంయుక్తంగా పని చేయనుంది. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించనుంది. వివిధ జిల్లాల్లో పార్టీ బలాబలాలు, డివిజన్లు మరియు స్థానిక సంస్థల వారీగా అభ్యర్థుల గెలుపు అవకాశాలు, పొత్తుల సమన్వయంలో ఎదురవుతున్న సవాళ్లపై లోతుగా అధ్యయనం చేసి ఈ ప్రత్యేక టీమ్ ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేయనుంది. ఈ కమిటీలు క్షేత్రస్థాయి నుంచి సేకరించి సమర్పించే నివేదికల ఆధారంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఆ నివేదికల ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు, సీట్ల సర్దుబాట్లపై పవన్ కల్యాణ్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల వేళ సీట్ల పంపకాలపై కూటమిలో అంతర్గత చర్చలు నడుస్తున్న తరుణంలో జనసేన ఈ ప్రత్యేక కమిటీని రంగంలోకి దించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జనసేన పార్టీ నాయకత్వానికి ఒక సవాల్ గా మారాయి. ఇన్నాళ్లూ ఓపిక పట్టిన నేతలు ఎంతకాలం నుంచో ఈ ఎన్నికల కోసం కాచుక్కూర్చుని ఉన్నారు. పవన్ కల్యాణ్ పై అభిమానంతో పార్టీ జెండాను పట్టుకుని వదలకుండా పన్నెండేళ్ల నుంచి చేతబూనిన వారు ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయాలని భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కూడా సీట్ల షేరింగ్ లో రాజీ పడబోమని చెప్పడం కొంత ఊరట నిచ్చే అంశమే. అయితే చివరకు సీట్ల షేరింగ్ విషయంలో పవన్ కల్యాణ్ కు పెద్ద సమస్య గా మారనుంది. సీట్ల షేరింగ్ ఎక్కువ అడిగితే వాటిని ఖచ్చితంగా గెలిపించుకోవాలి. తగ్గించుకుంటే ప్రత్యర్థులే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి కూడా ప్యాకేజీ అంటూ కామెంట్స్ చేస్తారు. రాజీ పడకుండా.. రహదారి ఏంటి? అన్నదే పవన్ కల్యాణ్ ముందున్న ప్రశ్న. ఏ నిర్ణయమైనా పవన్ కల్యాణ్ కు ఈ ఎన్నికలు పెద్ద సమస్యగా మారాయని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చాలా స్పష్టమైన, దూకుడు వైఖరిని ప్రదర్శిస్తున్నారు. కాకినాడలో జరిగిన పార్టీ కీలక సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కూటమి రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచ పటాలు పరిశీలించండి 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీని కూటమిలోకి తెచ్చే క్రమంలో టీడీపీ అభ్యర్థన మేరకు జనసేన సీట్లు తగ్గించుకుంది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ సీట్లు తగ్గిస్తామంటే ఒప్పుకునేది లేదని పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. చేసిన త్యాగాలు చాలని, సీట్ల కేటాయింపులో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. స్నేహపూర్వక పోటీకైనా సిద్ధమని ప్రకటించడం ఇప్పుడు సరికొత్త రాజకీయాలకు తెరలేపినట్లయింది. పొత్తుల లెక్కల్లో భాగంగా ఎక్కడైనా స్థానిక నాయకత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే, కొన్ని స్థానాల్లో స్నేహపూర్వక పోటీ కి వెడదామని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. అంటే ఒకరకంగా టీడీపీకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చిన పవన్ కల్యాణ్ అదే సమయంలో స్థానికంగా కూటమి నేతల మధ్య సయోధ్యను కుదుర్చుకోవాల్సిన బాధ్యత మీదేనంటూ లోకల్ లీడర్లపై పవన్ నెట్టేయడం కూడా ఒక రకంగా చర్చకు దారి తీసింది. ఒకే వార్డులో కూటమిలోని రెండు పార్టీలు పోటీ పడాల్సి వచ్చినా వెనకడుగు వేయొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. అదే సమయంలో కూటమి ధర్మం పాటించాలని పిలుపు నిచ్చారు. గత ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడిన గ్రౌండ్ లెవల్ కార్యకర్తలను, వీరమహిళలను ఈ ఎన్నికల ద్వారా బలోపేతం చేయాలనేది పవన్ ప్రధాన లక్ష్యం. 15 శాతం సీట్లు మాత్రమే జనసేనకు ఇస్తారంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. వంద శాతం స్టయిక్ రేట్ లక్ష్యంగా పనిచేయాలని పార్టీకి బలమున్న ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే స్థానిక ఎన్నికల్లో కూడా 100 శాతం విజయాల రేటును నమోదు చేయాలనే వ్యూహంతో ముందుకు వెళు న్నారు. ఎన్నికల సన్నద్ధత, వ్యూహాల కోసం ప్రత్యేక కమిటీని నియమించారు. ప్రచార కమిటీ బాధ్యతలను మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగించారు. మీరు అన్నట్లుగానే పవన్ కల్యాణ్ తాజా స్పీచ్‌ను బట్టి చూస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తన ఆత్మగౌరవాన్ని, క్యాడర్ ప్రయోజనాలను పణంగా పెట్టి సీట్ల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.



# ఏటీఎంలలో దుర్గమ్మ ప్రసాదం

**విజయవాడ, సెప్టెంబర్ 26 పెన్ పవర్:** రాష్ట్రంలో మొదటిసారిగా దుర్గమ్మ దేవస్థానంలో ప్రసాదం ఏటీఎంను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. భక్తులు ప్రసాదం కౌంటర్ల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే శ్రమ లేకుండా లడ్డూ ప్రసాదాన్ని పొందేందుకు ఈ ఆధునిక సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్. ఖ్యూ× ద్వారా డిజిటల్ చెల్లింపులు జరిపి క్షణాల్లో ప్రసాదం పొందేలా రూపొందించారు. ప్రస్తుతం ట్రయల్ రన్ గా ఏర్పాటు చేశామని..పనితీరు పరిశీలించిన తర్వాత భక్తుల రద్దీ అధికంగా ఉండే ఇతర ప్రాంతాల్లోనూ మరిన్ని యంత్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం అన్నారు. ఉత్సవాల రద్దీ సమయంలోనే కాదు సాధారణ రోజుల్లోనూ సులువుగా లడ్డూ ప్రసాదం పొందొచ్చన్నారు. మరోవైపు ఫేక్ పూజా టికెట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్. దేవాలయ దర్శనాలు, సేవల పేరిట దళారుల ప్రమేయాన్ని ఉపేక్షించేది లేదన్నారు. విజయవాడలో ఇటీవల వెలుగుచూసిన ఫేక్ పూజా టికెట్ల వ్యవహారంపై దేవస్థానం అధికార యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేసిందని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ సేవలను కేవలం ప్రభుత్వం, దేవస్థానం అధికారికంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్లు, డిజిటల్ యాప్‌లు , అధీకృత కౌంటర్ల ద్వారా మాత్రమే పొందాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పారదర్శకంగా సేవా టికెట్లు పొందాలని, దళారులను ప్రోత్సహించవద్దన్నార. ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. సామాన్య భక్తునికే అగ్రస్థానం కల్పించే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. రద్దీ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాద వితరణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎండ, వర్షాల బారిన పడకుండా షెడ్ల నిర్మాణం, నిరంతర పర్యవేక్షణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులందరూ అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

# అంబటి రాంబాబును వెంటాడుతున్న ఈడీ..!

**గుంటూరు సెప్టెంబర్ 26 పెన్ పవర్:**
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ మద్యం రవాణా టెండర్ల కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని అధికారులు ఆయనకు స్పష్టం చేశారు. మద్యం రవాణా కేసులో అంబటి రాంబాబును విచారణ సెగ గట్టిగానే వెంటాడుతోంది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు ఇప్పటివరకు ఆయనకు రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. మొదటగా సెప్టెంబర్ 18న అంబటి రాంబాబుకు తొలిసారిగా ఈడీ నోటీసులు వెళ్లాయి. సెప్టెంబర్ 24న తమ ముందు హాజరుకావాలని అధికారులు అందులో పేర్కొన్నారు. అయితే ఆ సమయంలో తాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, పాత తేదీలతో ఉన్న నోటీసులు పంపారంటూ అంబటి రాంబాబు పేర్కొన్నారు. చట్టపరమైన సలహా తీసుకునేందుకు వీలుగా తనకు కొత్త నోటీసు ఇవ్వాలని ఆయన కోరారు. అంబటి రాంబాబు అభ్యర్థన మరియు మునుపటి గడువు ముగిసిన నేపథ్యంలో, ఈడీ అధికారులు సెప్టెంబర్ 24న మరోసారి నోటీసులు జారీ చేశారు. సెప్టెంబర్ 25న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు స్పష్టం చేశారు. మద్యం డిపోల నుండి షాపులకు మద్యం రవాణా చేసే కాంట్రాక్టును దక్కించుకున్న కొంతమంది వైఎస్సార్‌సీపీ నేతలతో మాజీ మంత్రికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఒకవేళ విచారణ పేరిట ఈడీ కఠిన చర్యలు తీసుకోవడం గానీ, అరెస్టు చేయడం గానీ చేస్తే.. దాన్ని రాజకీయ కక్షసాధింపుగా చిత్రీకరించి విక్టిమ్ కార్డ్ ఉపయోగించాలనేది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది. కేంద్రంలో ఉన్న పవర్, విచారణ సంస్థల వద్ద లభించిన దస్త్రాల ఆధారంగా చట్టపరంగా ముందుకెళ్తున్న ఈడీపై ఇలా రాజకీయ రంగు పూయడం ద్వారా కేసు తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, రాజ్యాంగబద్ధమైన కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరును, వారి వద్ద ఉన్న పక్కా మనీ-ట్రయల్ ఆధారాలను తక్కువ అంచనా వేయడం వల్లే అంబటి ఈ తరహా గేమ్స్ ఆడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోగ్య నెపంతో సమయం దాటవేసే రాజకీయాలు ఎంతో కాలం నిలబడవు. బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ సాక్ష్యాలు, బినామీల వాంగ్మూలాలు ఇప్పటికే ఈడీ చేతిలో ఉన్నందున తప్పించుకునే ప్రయత్నాలు ఆయనకు మరిన్ని చిక్కులు తెచ్చిపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈడీ బిగించే ఆర్థిక చక్రబంధం ముందు రాజకీయ ప్రదర్శనలు, ప్రెస్ మీట్లు పనిచేయవని, చట్టబద్ధమైన ప్రక్రియకు హాజరై తన తాను చెప్పే 90 ఎంఎల్ కథలు నిరూపించుకోకపోతే టెండర్ల నిబంధనలను ఉల్లంఘించి, ప్రభుత్వం నిర్దేశించిన రవాణా రేట్లను భారీగా పెంచడం ద్వారా కోట్ల రూపాయల నిధులు దారిమళ్లాయనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. ఈ క్రమంలోనే గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన వ్యక్తిగత బ్యాంక్ లావాదేవీల వివరాలు, ఆస్తుల పత్రాలతో సహా విచారణకు రావాలని ఈడీ అధికారులు అంబటి రాంబాబును ఆదేశించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక వ్యక్తులను అరెస్ట్ చేసిన ఈడీ, అంబటి రాంబాబు విచారణ ద్వారా మరిన్ని కీలక రహస్యాలను ఛేదించాలని భావిస్తోంది.

## కొత్త జెన్ జీ ఓటర్లు....మూడు కోట్ల మంది

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26, పెన్ పవర్:** కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) 2025లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను ప్రారంభించినప్పటి నుంచి 18 నుంచి 28 ఏళ్ల వయస్సు గల ( కేటగిరీకి చెందిన దాదాపు 2.73 కోట్ల మంది కొత్తగా ఓటర్ల జాబితాలో చేరినట్లు అధికారులు వెల్లడించారు. వార్షిక సమగ్ర సమీక్ష నిర్వహించకపోవడం వల్ల యువ ఓటర్ల నమోదు నిలిచిపోయిందంటూ వస్తున్న కథనాల నడుమ ఈ గణాంకాలు వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచారానని ఈసీ అధికారులు ఖండించారు. వార్షిక సమీక్షతో సంబంధం లేకుండా అర్హులైన పౌరులు నిరంతరం తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 'సబ్‌స్క్రిప్షన్ పద్ధతి/ కంటిన్యూ అప్‌డేట్' అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఈ 2.73 కోట్లలో తొలిసారి ఓటు హక్కు పొందిన వారితో పాటు, ఇప్పటికే అర్హత ఉండి ఇటీవల జాబితాలో చేరిన లేదా వివరాలను అప్‌డేట్ చేసుకున్న 18-28 ఏళ్ల మధ్య యువకులు కూడా ఉన్నారని తెలిపారు. "ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సెక్షన్ 14లో 2021లో చేసిన సవరణ ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు లేనివారు లేదా జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి పౌరుడూ ఎలాంటి సమీక్ష ప్రక్రియ కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండానే నిరంతర అప్‌డేట్ విధానం ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. స్పెషల్ సమరీ రివిజన్ , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండూ సెక్షన్ 21(3) కింద చేపట్టే ఆప్షన్ ప్రక్రియలు మాత్రమే.

ఈ రెండింటినీ ఒకేసారి నిర్వహించాలనే చట్టబద్ధమైన నిబంధనేదీ లేదు" అని అధికారులు వివరించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 14(బీ)కి చేసిన సవరణ తర్వాత ఈ నాలుగు అర్హత తేదీలను అందుబాటులోకి తెచ్చారు. ఈ నాలుగు తేదీలలో ఏ రోజైనా 18 ఏళ్లు పూర్తి చేసుకునే పౌరులు ముందుగానే 'ఫారం 6' ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడికి అర్హత వయస్సు వచ్చే త్రైమాసికంలో ఆ దరఖాస్తును పరిశీలిస్తారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత కూడా నిరంతర అప్‌డేట్ ప్రక్రియ కొనసాగుతుందని, కాబట్టి తదుపరి సమీక్ష వరకు ఆగాల్సిన పనిలేదని ఎన్నికల సంఘం తెలిపింది. కొత్త ఓటరు నమోదు కోసం 'ఫారం 6'ను కేటాయించారు. బిహార్‌లోని ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత నవంబర్ 2025లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే ఈ ఏడాది అసోం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలలో కూడా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేసి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. ఎస్ఐఆర్, ఎస్ఎస్ఆర్, నిరంతర అప్‌డేట్ అనేవి వేర్వేరు ప్రక్రియలని ఈసీ స్పష్టం చేసింది. ఎస్ఐఆర్ సమయంలోనూ 18-28 ఏళ్ల వయస్సు వారిలో 2.73 కోట్ల మంది కొత్తగా చేరడం యువ ఓటర్ల నమోదు ఆగిపోలేదనడానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఏఐ ముప్పు.. 100 కోట్ల ప్రాణాలకు ప్రమాదమా?



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచాన్ని మార్చేస్తున్న వేగం ఎంత ఆశ్చర్యకరంగా ఉందో.. అదే స్థాయిలో దాని దుర్వినియోగంపై ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి. వైద్యం, విద్య, సాఫ్ట్‌వేర్, రక్షణ, పరిశోధన వంటి రంగాల్లో ఏఐ వినియోగం విస్తరిస్తున్న సమయంలో.. ఈ సాంకేతికత తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే ఎదురయ్యే పరిణామాలు ఊహించలేనివిగా ఉండొచ్చని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హెచ్చరించినట్లు సమాచారం.ఏఐ సామర్థ్యాలు పెరుగుతున్న కొద్దీ దాని ప్రమాదకర వినియోగానికి కూడా అవకాశాలు పెరుగుతున్నాయని గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెడు ఉద్దేశాలు ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు అధునాతన ఏఐ టూల్స్‌ను ఉపయోగించగలిగితే.. సైబర్ దాడులు, జీవ భద్రతకు సంబంధించిన ముప్పులు, తప్పుడు సమాచార వ్యాప్తి వంటి అనేక రంగాల్లో భారీ నష్టం కలిగించే అవకాశం ఉందనే చర్చ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలోనే ఏఐని కేవలం ఒక సాంకేతిక విప్లవంగా చూడకుండా.. ప్రపంచ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాల్సిన అవసరం ఉందనే వాదన బలపడుతోంది. కోట్లాది మందికి ఉపయోగపడే ఒక టెక్నాలజీ, అదే సమయంలో కోట్లాది మందికి ప్రమాదం కలిగించే సాధనంగా మారకుండా నియంత్రణ వ్యవస్థలు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

100 కోట్ల మంది ప్రాణాలు పోయే ప్రమాదం అనే గేట్స్ వ్యాఖ్యను అక్షరాలా భవిష్యవాణిగా చూడటం కంటే.. ఏఐ దుర్వినియోగం ఎంతటి స్థాయిలో విపత్తుకు దారితీయవచ్చనే హెచ్చరికగా చూడాలి. ప్రస్తుతానికి ఏఐ వల్ల అలాంటి మరణాల సంఖ్యకు నిర్దిష్ట ఆధారం ఉందని చెప్పలేం. అయితే అత్యంత శక్తివంతమైన సాంకేతికతను భద్రతా నియంత్రణలు లేకుండా అభివృద్ధి చేయడం వల్ల తలెత్తే ప్రమాదాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.ఇక ప్రభుత్వాల పాత్ర ఇక్కడ కీలకంగా మారుతోంది. ఏఐ అభివృద్ధిని అడ్డుకోవడం కాకుండా.. దాని వినియోగానికి స్పష్టమైన భద్రతా ప్రమాణాలు, బాధ్యతాయుతమైన నియమాలు, పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏఐ సంస్థలు కూడా తమ మోడళ్లలో భద్రతా పరీక్షలు, దుర్వినియోగ నిరోధక వ్యవస్థలు మరింత బలోపేతం చేయాల్సి ఉంటుంది.మరోవైపు ఏఐ వల్ల మానవాళికి కలిగే ప్రయోజనాలను విస్మరించలేం. వ్యాధుల గుర్తింపు నుంచి కొత్త ఔషధాల పరిశోధన వరకు, ఉత్పాదకత పెంపు నుంచి విద్యా రంగం వరకు ఈ టెక్నాలజీ ఇప్పటికే అనేక మార్పులకు కారణమవుతోంది. అందుకే అసలు సవాలు ఏఐని ఆపడం కాదు.. మనిషి నియంత్రణలో భద్రతా ప్రమాణాలతో దాన్ని ఎలా అభివృద్ధి చేసి వినియోగించాలన్నదే.బిల్ గేట్స్ హెచ్చరిక ఈ ప్రశ్నను మరోసారి ప్రపంచం ముందుకు తీసుకొచ్చింది. భవిష్యత్తులో ఏఐ ఎంత శక్తివంతంగా మారుతుందన్నదానికంటే.. ఆ శక్తిని ఎవరు, ఎలా ఉపయోగిస్తారన్నదే అసలు కీలక అంశంగా మారనుంది.

# రఘురామ బిజీనా.. మౌనమా.. !



శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణంరాజు మౌనంగా ఉన్నారు. తరచుగా మీడియా ముందుకు వచ్చి.. కామెంట్లు చేసే ఆయన ఇటీవల కాలంలో ఫుల్లు సైలెంట్ అయిపోయారు. అలాగని.. నియోజకవర్గంలో ఆయన యాక్టివ్‌గా లేరా.. అంటే.. ఉన్నారనే చెబుతున్నారు. తన నియోజకవర్గ పనుల్లో, అధికారిక బాధ్యతల్లో చాలా బిజీగా ఉన్నారని అనుచరులు చెబుతున్నారు. .గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోజూ ప్రెస్‌మీట్‌లు, 'రచ్చబండ' కార్యక్రమాలతో నిరంతరం వార్తల్లో నిలిచిన రఘురామ ఇప్పుడు ఆ మేరకు దూకుడు ప్రదర్శించకపోవడం మాత్రం చర్చకు దారితీస్తోంది.అయితే.. దీనికి -డిప్యూటీ స్పీకర్ హోదా-లో ఉండటం వల్ల రాజకీయ విమర్శల జోరును కాస్త తగ్గించారని భావిస్తున్నారు. ఇక, క్షేత్రస్థాయిలో ఆయన చురుగ్గానే నిర్ణయాలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు అదేవిధంగా సొంత సామాజిక వర్గం మద్దతుతో ఆయన విజయం దక్కించుకున్నారు. ఈ దఫా మాత్రం.. తను సొంతంగా పోటీ చేసినా విజయం దక్కించుకునే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది.

ఇటీవల వినాయక చవితి నిమజ్జన ఊరేగింపుల సమయంలో, రాష్ట్రవ్యాప్తంగా డీజేల వినియోగానికి అనుమతులు ఉన్నప్పటికీ, తన నియోజకవర్గంలో శాంతిభద్రతల దృష్ట్యా డీజేల శబ్దాలపై కఠినంగా నిరాకరిస్తూ తీసుకున్న నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇక, రామాలయ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దీనిపై పూర్తిస్థాయిలో ఆయన దృష్టి పెట్టారని అంటున్నారు. అయితే.. మనసులో మాత్రం కొంత మేరకు అసంతృప్తి కొనసాగుతోంది.

గతంలో జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసు విచారణలు, అలాగే ఆయనకు వ్యతిరేకంగా పారిశ్రామికవేత్తలు దాఖలు చేసిన కొన్ని వ్యక్తిగత వివాదాల కేసులు కోర్టుల్లో కొనసాగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం తనకు తగిన విధంగా స్పందించలేదన్న ఆవేదన ఆయనలో కనిపిస్తోంది. ఇక, కూటమిలో కలివిడి విషయానికి వస్తే.. ఆయన టీడీపీ కంటే కూడా.. బీజేపీ నాయకులతో రిలేషన్ ఎక్కువగా మెయిటెన్ చేస్తున్నారని అంటున్నారు. అయితే.. ఈ విషయంలో ఎలాంటి వివాదాలు లేకపోవడం గమనార్హం.

ఇక, వచ్చే ఎన్నికల్లో.. మళ్లీ ఎంపీగా వెళ్లాలన్న ప్రయత్నం ఒకవైపు కొనసాగిస్తూనే.. ఉండిలో తనదైన ఓటు బ్యాంకును పెంచుకునేలా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారట. ప్రస్తుతం మౌనంగా ఉన్నప్పటికీ.. రాజకీయ వ్యూహాల విషయంలో మాత్రం దూకుడుగా నే ఉన్నారని అంటున్నారు.

## ఏపీలో మొదలైన ఇన్‌ఫ్లుయెన్సర్స్ హవా.. రాజమండ్రిలో పర్యాటక కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం!

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్ల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఇన్‌ఫ్లుయెన్సర్ల పాలసీ తీసుకువచ్చిన రెండు రోజులకే రాజమండ్రి కేంద్రంగా రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో "డిజిటల్ అజెండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీ డిజైన్ టూరిజం" గ్లోబల్ థీమ్ ఆధారంగా సదస్సు నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరంలో జరిగే రాష్ట్ర స్థాయి వేడుకలకు పర్యాటక రంగానికి చెందిన ప్రముఖులు, టూర్ ఆపరేటర్లు, ఆతిథ్య రంగ ప్రతినిధులతోపాటు కంటెంట్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్స్ హాజరుకానున్నారని మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా వెల్లడించారు.పర్యాటక ప్రచారం, పర్యాటక గమ్యస్థానాల మార్కెటింగ్, కంటెంట్ క్రియేషన్, డిజిటల్, ఏఐ ఆధారిత పర్యాటక పరిష్కారాలపై రాజమండ్రి సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. సోషల్ మీడియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్రియేటర్, ఇన్‌ఫ్లుయెన్సర్ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన వెల్లడించారు. గోదావరి ప్రాంతంలో క్యూరేటెడ్ ఫామిలియరైజేషన్ ట్రిప్స్ కోసం సెప్టెంబర్ 26న విశాఖపట్నం నుండి హాఫ్-ఆన్ హాఫ్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను రాజమండ్రికి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతంలోని విభిన్న పర్యాటక విశేషాలను అనుభవించి డాక్యుమెంట్ చేసి సోషల్ మీడియా వేదికగా ఏపీ పర్యాటక ప్రాంతాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కంటెంట్ క్రియేటర్లకు, ఫోటోగ్రాఫర్లకు,స్టోరీ టెల్లర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లకు అద్భుతమైన అవకాశమని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# నిద్రకు ముందు ఫోన్ చూస్తున్నారా?.. ఈ నష్టాలు తప్పవంటున్న న్యూరాలజిస్టులు



చాలామందికి పడుకునే ముందు సెల్‌ఫోన్ చూడటం అలవాటుగా మారిపోయింది. కాసేపు సోషల్ మీడియా చూస్తామని ఫోన్ తీసుకున్నా.. వార్తలు, రీల్స్, వీడియోలు, నోటిఫికేషన్లతో గంటల తరబడి స్క్రోల్ చేస్తుంటారు. అయితే ఈ అలవాటు నిద్రపై తీవ్ర ప్రభావం చూపుతుందని న్యూరాలజిస్టులు చెబుతున్నారు.ముంబై జస్లోక్ హాస్పిటల్ న్యూరాలజీ డైరెక్టర్ డాక్టర్ జాయ్ డి. దేశాయ్ ప్రకారం.. రాత్రిపూట ఎక్కువసేపు ఫోన్ ఉపయోగించడం వల్ల మెదడు చురుకుగానే ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా, చిన్న వీడియోలు, వరుసగా వచ్చే కొత్త కంటెంట్ మెదడును నిరంతరం ఉత్తేజపరుస్తాయి. అలాంటి సందర్భంలో నిద్రకు భంగం కలుగుతుంది. దీంతోపాటు ఫోన్ స్క్రీన్ నుంచి వచ్చే నీలి కాంతి శరీరంలోని మెలటోనిన్ అనే నిద్ర హార్మోన్ బ్యాలెన్స్ పై ప్రభావితం చేయొచ్చు. దీంతో నిద్ర పట్టేందుకు ఆలస్యం కావడం, నిద్రనాణ్యతలో తేడా వంటి సమస్యలు రావచ్చు.ముఖ్యంగా నిద్రకు ముందు ప్రతికూల వార్తలను పదే పదే చూడటాన్ని డూమ్‌స్క్రోలింగ్ అంటారు. ఇది ఆందోళన, ఒత్తిడిని పెంచి మనసును నిద్రకు దూరం చేయవచ్చు.

నిద్ర శరీరానికి, మెదడుకు విశ్రాంతి మాత్రమే కాదు.. జ్ఞాపకశక్తి, భావోద్వేగ నియంత్రణ వంటి కీలక పనులకు కూడా అవసరం. అందుకే పడుకునే ముందు ఫోన్‌కు దూరంగా ఉండి ప్రశాంతమైన దినచర్యను పాటించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆధ్యాత్మికం : భర్త చెప్పిందే చేసినప్పుడు భార్యకు పాపం అంటదా.. బుద్ధుడు బోధించిన ధర్మోపదేశం ఇదే..!




రాజగృహంలో ఒక గొప్ప సంపన్నుడికి ఒక కూతురు ఉండేది.. ఆమె ధర్మాన్ని అభిమానించేది. ఒకరోజున కుక్కుట మిత్రుడినే వేటగాడు బండి మీద లేడి మాంసం అమ్ముకుంటూ నగరంలోకి వచ్చాడు. అతడ్ని చూడగానే ఆ శ్రీమంతురాలైన అమ్మాయి మనసు పారేసుకుంది. ఆ వేటగాడ్ని ప్రేమించింది. ఇక వెనకా ముందూ ఆలోచించకుండా అతడి వెంటనే బయల్దేరింది. ఒక చిన్న పల్లెల్లో కాపురం పెట్టింది. ఈ దాంపత్యం ఫలితంగా ఏడుగురు కొడుకులు పుట్టారు. పిల్లలంతా పెద్దవాళ్లయ్యారు వాళ్ల పెళ్లిళ్లు కూడా అయిపోయాయి.

కుక్కుటుమిత్రుడికి, ఆయన భార్యకు వయసు మీద పడింది. దివ్యదృష్టితో వీళ్లను చూసిన బుద్ధుడు ఏదో ఒక రోజు ఆ దంపతులు వాళ్ల సంతానమూ ధర్మాన్ని తెలుసుకోగలరని అనుకున్నాడు. దాంతో బుద్ధుడు అడవిలోకి వెళ్లి వేటగాడు వలలు పన్నిన చోటుకు వెళ్లాడు. దాని పక్కనే తన పాదముద్రలు కనపడేటట్లు చేసి అక్కడికి కొంచెందూరంలో ఉన్న పొదలో కూర్చున్నాడు.కుక్కుట మిత్రుడు వచ్చి చూడగానే ఏ జంతువుగానీ, పక్షిగానీ ఉచ్చుల్లో ఉండకపోవడం గమనించాడు. వల ఖాళీగా ఉంది.. అయితే, పక్కనే ఎవరివో కాలిగుర్తులు కనిపించాయి. దాంతో తాను రావడానికి ముందే ఎవరో ఇక్కడకు వచ్చి వలలో పడ్డ జంతువును విడిపించి ఉండాలి అని వేటగాడు భావించాడు. చుట్టూ పరిశీలించి చూడగా దగ్గరలో పొదలో కూర్చొని ఉన్న బుద్ధుడు కనిపించాడు. "ఓహో. నా వలలో చిక్కిన వాటిని ఇతడే 'విడిపించాడు' అని నిశ్చయించుకున్నాడు. ఆ పొదలో ఉన్న వ్యక్తి మీద వేటగాడికి చాలా కోపం వచ్చింది.

**విల్లు చేతబట్టి**

కోపంతో విల్లు చేతిలోకి తీసుకొని బాణం ఎక్కుపెట్టాడు. అయితే, అమ్ములపొది నుంచి బాణం తీయపోతుండగా అతడి చేయి కొయ్యబారి పోయింది... ఎటూ కదల్లేకపోయాడు. శిలావిగ్రహం చేయిలాగా అయిపోయింది. చాలా సేపటివరకు ఇంటికి రాకపోవడంతో అతడి పిల్లలు నెతుక్కుంటూ అక్కడికి చేరుకున్నారు. ఎటు కదల్లేని స్థితిలో ఉన్న అతని తండ్రి కనపడ్డాడు. ఆ పక్కనే కొంచెం దూరంలో బుద్ధుడు కూడా కనపడ్డాడు. ఆయన తన తండ్రి శత్రువేమోనని వాళ్లకు సందేహం కలిగింది. అందరూ ఒక్కసారిగా విల్లంబులు సంధించారు. కానీ, వాళ్లు కూడా ఎక్కడివాళ్లు అక్కడ స్తంభించిపోయారు.

**ఈసారి తల్లి వచ్చింది**

తండ్రీ పిల్లలూ ఎంతకూ ఇంటికి చేరకపోవడంతో తల్లి వాళ్లను వెతుక్కుంటూ ఆడవిలోకి ఆమె వెంట కోడళ్లుకూడా వచ్చాడు. తన భర్త, కొడుకులూ కూడా బుద్ధుడి పై బాణాలు ఎక్కు పెట్టి ఉండటం చూసి ఆమె కోప్పడింది. 'అయ్యో, అయ్యో నా తండ్రిని చంపొద్దు. ఆ బాణాలు వేయొద్దు' అని తన భార్య మాటలు ఎప్పుడైతే విన్నాడో. అప్పుడు పొదలో ఉన్న ఆయన తన మామగారు అది వేటగాడు. భావించాడు.

ఆమె పిల్లలందరూ ఆయన తమ తాతగారు అని కలవరపడ్డారు. వాళ్లలో ప్రేమాభిమానాలు పొంగుకొచ్చాయి. వాళ్ల దగ్గరకు వచ్చిన తల్లి బాణాలు అవతల పారేయండి. నా తండ్రి కాళ్లమీద పడండి' అని ఉద్వేగంతో చెప్పింది. ఆ సమయానికి వాళ్ల హృదయాలు కరిగిపోయాయని బుద్ధుడు కూడా గ్రహించాడు. ఆ నాణాలు, ధనుస్సులు తీసి అవతల పడేస్తారని ఆయనకు అనిపించింది. వాళ్లు తమ చేతుల్లోని ధనస్సులు.. బాణాలు వదిలేసి ఆయన దగ్గరకు వచ్చి నమస్కారం చేశారు. అప్పుడు బుద్ధుడు వాళ్లకు ధర్మాన్ని బోధించాడు. ధర్మోపదేశం విని అందరూ దర్మపరులయ్యారు.

ఆమె ఏ పాపం చేయలేదా ?

బుద్ధుడు జేతమన విహారానికి వచ్చి వేటగాడి కుటుంబ వృత్తాంతం అక్కడి భిక్షువులకు చెప్పాడు. అప్పుడు బిక్షువులు' వేటగాడి భార్యది మాత్రం దుష్కర్మ కాదా ? ఆమె ఏ పాపం చేయలేదా? జీవి హింసకు పాలుపడలేదా? ప్రోత్సహించలేదా? ఉరులూ, వలలూ, బాణాలూ. ధనస్సులూ తీసుకొని ఆమె వేటగాడి వెంట వెళ్లేది కదా అని అడిగారు. అప్పుడాయన మాట్లాడుతూ..'భిక్షువులారా! సోతపన్ను లైనవారు (సంసార చక్రానికి కట్టిపడేసి ఉంచే బంధాలలో మూడింటిని తెంచుకొని నిర్వాణాన్ని చ్చే జ్ఞాన మార్గంలో ప్రవేశించినవారే పోతాపమ్ములు) ఎవరినీ చంపరు.

ఇంకెవరినీ ప్రాణ హింసకు ప్రోత్సహించరు, అంగీకరించరు. అయితే. వేటగాడి భార్యగా అతడు చెప్పిన పనులు చేయక తప్పింది కాదు. తాను భర్త చేస్తున్న జీవహింసలో పాల్గొంటున్నట్టు ఆమెకెప్పుడూ తోచలేదు. సాయం చేస్తున్నానని భావించలేదు. పుండు లేని చేతిని విషం ఎట్లా బాధించదో... ఆమెకు పాపం పట్ల కోరిక లేనందువల్ల దుష్కర్మకు పాల్పడినట్టు కాదు' అని బుద్ధుడు వాళ్లకు వివరించాడు.

# కర్నూలు లోకల్ ఫైట్: కాకెక్కుతోన్న టీడీపీ-వైసీపీ




మున్సిపల్ ఎన్నికల వేడి క్షేత్రస్థాయిలో జోరందుకున్న కర్నూలులో అధికార పార్టీ నాయకులకు పెద్ద టెస్టే ఎదురు కానుందని అంటున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రాజకీయం ప్రస్తుతం అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య అత్యంత ప్రతిష్టాత్మకంగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు చట్ట సవరణ ఆమోదించడంతో, కర్నూలు మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ప్రస్తుత కర్నూలు మున్సిపల్ ఎన్నికల రాజకీయ ముఖచిత్రం ఆసక్తిగా మారింది.

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా 68 వార్డులకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాలు కూడా విడుదలయ్యాయి. మొత్తం నగర ఓటర్ల సంఖ్య సుమారు 4,79,861 గా ఉంది. 68 వార్డుల పరిధిలో రాజకీయాలు ఈ ఓటర్ల చుట్టూనే తిరుగుతోంది. ఇటీవలి వినాయక చవితి ఉత్సవాలలో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు, స్థానిక యువజన సంఘాలకు, గణేష్ మండపాలకు భారీగా విరాళాలు అందించడం గమనార్హం. అయితే.. వీరిలో కొందరు వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. దీంతో టీడీపీకి అనుకూలంగా ఉన్న వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేయడంతో.. అధికార పార్టీలో గుబులు రేగింది. అయితే.. ఈ విరాళాలు తమను ఏమీ చేయలేవని మంత్రి భరత్ పేర్కొనడం గమనార్హం.

2024 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు నుండి గెలిచి మంత్రి అయిన టీజీ భరత్ నేతృత్వంలో ఈ ఎన్నికలు నిర్వహించడం తెలిసిందే. దీంతో ఈ ఎన్నికలు కూటమికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. కార్పొరేషన్‌పై పట్టు సాధించడం ఆయనకు ఒక పెద్ద రాజకీయ పరీక్షగా మారిందని స్థానిక రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉండటం, అసెంబ్లీ ఎన్నికల నాటి క్లీన్ స్వీప్ ఉత్సాహంతో అత్యధిక వార్డులతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. వీరికి జనసేన, బీజేపీ శ్రేణుల మద్దతు కూడా కలిసి రానుంది.

ఇక, వైసీపీ కూడా దూకుడుగానే ఉంది. గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీపీ ఏకపక్షంగా విజయం సాధించి 52 వార్డులలో 41 గెలిచింది. మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో పార్టీ కేడర్‌ను కాపాడుకోవడం వారికి సవాలుగా మారినా దానిని అధిగమించేందుకు నిరంతరం ప్రయత్నాలు సాగిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ముందే వైసీపీలోని కొందరు ముఖ్య నేతలు, మాజీ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా పార్టీ మారుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ, బలమైన అభ్యర్థులను రంగంలోకి దంపి తిరిగి పట్టు నిలుపుకోవాలని పార్టీ అధిష్టానం చూస్తోంది.

మేయర్ అభ్యర్థిని ప్రజలే నేరుగా ఎన్నుకోనుండటంతో, వార్డు స్థాయి నేతల ఆధిపత్యం కంటే బలమైన, ప్రజల్లో ఆదరణ ఉన్న ప్రధాన ముఖాన్ని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టడం పార్టీలకు కీలకం కానుంది. ఇక, స్థానిక సమస్యలను ప్రస్తావించడంలో వైసీపీ ముందుంటే.. వాటిని పరిష్కరిస్తున్నామని.. నిధులు కూడా తెస్తున్నామని.. మంత్రి టీజీ భరత్ ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కాకపోయినా.. కర్నూలులో స్తానిక ఎన్నికల కాక మాత్రం రగులుతోంది. ఒకవైపు వైసీపీ నాయకులు.. మరోవైపు టీజీ మంత్రాంగం రెండూ కూడా నగర పోరును వేడెక్కిస్తున్నాయి.

## మౌనం.. ముప్పు!

మౌనం కొన్నిసార్లు మాటల కంటే ఎక్కువ చెబుతుంది. కానీ ఒక సంస్థపై నీలినీడలు కమ్ముకున్నప్పుడు, మౌనం ఒక శూన్యతను సృష్టిస్తుంది. ఆ శూన్యతను ఊహాగానాలు, అనుమానాలు, పరస్పర విరుద్ధ కథనాలు వెంటనే నింపేస్తాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును "మౌనం ఒక రాజకీయ వ్యూహం" అనే నమ్మకంతోనే తరచూ గుర్తుచేసుకుంటారు. ఆయన తక్కువగా మాట్లాడేవారు, ఎక్కువగా ఆలోచించేవారు. అది రావు రాజకీయ తత్వానికి, పాలనా శైలికి సరిపోయి ఉండవచ్చు. కానీ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ప్రశ్నలు తలెత్తుతున్న తరుణంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కి అది వ్యూహం కాకూడదు. ఎన్నికల ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పునఃసమీక్ష (ఎస్ఐఆర్)పై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. పదినెలల వ్యవధిలో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు సెప్టెంబర్ 23న 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రచురించిన పరిశోధనాత్మక కథనం వెల్లడించింది. దీంతో ఏర్పడిన రాజకీయ దుమారంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ మౌనం ప్రతిపక్షానికి బలమైన అస్త్రంగా మారింది. కానీ అంతకుమించి ముఖ్యమైనది.. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించే బాధ్యత కలిగిన ఒక రాజ్యాంగ సంస్థ విశ్వసనీయతపైనే ఇది ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

కథనం యువ రిపోర్టర్ రాసిందని, దాని ప్రామాణికతనే ప్రశ్నిస్తూ బీజేపీ ప్రతినిధులు పలు వివరణలు ఇచ్చారు. ఇలాంటి స్పందనలను భయాందోళనగానో, అసలు అంశం నుంచి దృష్టి మరల్చే ప్రయత్నంగానో చూడొచ్చు. కానీ ఏదీ కూడా, ఈసీఐ నుంచి వచ్చే అధికారిక వివరణకు ప్రత్యామ్నాయం కాదు. ఈ వివాదం వెలుగులోకి వచ్చి మూడు రోజులు దాటినా, ఇతర ఇద్దరు కమిషనర్లతో కలిసి సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించి విషయాన్ని పరిష్కరించాల్సిన అవసరం సీఈసీకి కనిపించలేదు.

నిజమే, స్పష్టీకరణ ఇచ్చినా ప్రతిపక్షం సంతృప్తి చెందకపోవచ్చు. రాజకీయ పార్టీలు ఎప్పుడూ మరో వాదనను వెతుక్కోగలవు. అదే రాజకీయం. కానీ సంస్థలు మాత్రం, ప్రతి వివరణనూ ఎవరో ఒకరు సవాలు చేస్తారన్న అంచనాతో పనిచేయలేవు. వాస్తవాలను రికార్డులో ఉంచాల్సిన బాధ్యత వాటిపై ఉంది. కథనం వాస్తవానికి విరుద్ధమైతే, ఈసీఐ దాన్ని స్పష్టంగా చెప్పాలి, అవసరమైతే న్యాయపరమైన చర్య తీసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం గందరగోళాన్ని పరిష్కరించదు, దాన్ని మరింత పెంచుతుంది. ఎన్నికల సంఘం ఎంత ఎక్కువ కాలం మౌనంగా ఉంటే, రాహుల్ గాంధీ నడిపిస్తున్న "ఓటు చోరీ", "సంస్థ చోరీ" కథనానికి బలం చేకూర్చే అవకాశం ప్రతిపక్షానికి అంత ఎక్కువగా లభిస్తుంది. 2027లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ ఉష్ణోగ్రత మరింత పెరగనుంది. అందుకే రాజ్యాంగ సంస్థ నుంచి స్పష్టత రావడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఈ వివాదానికి మరో కోణం కూడా ఉంది. మౌనం వీధి రాజకీయాలను కూడా ప్రోత్సహిస్తుంది. నిరసనలు తెలిపే, సీఈసీ రాజీనామాను డిమాండ్ చేసే ప్రజాస్వామిక హక్కు ప్రతి సంఘానికీ ఉంది. కానీ నిరసనలు సంస్థలకు ప్రత్యామ్నాయం కాలేవు, వీధి సమీకరణ ద్వారా రాజ్యాంగ సంస్థలు ఎలా పనిచేయాలో నిర్దేశించడమూ సరికాదు.

అయితే, మోదీ ప్రభుత్వం ఎప్పుడూ తప్పులు చేయలేదని, దాని విధానాలన్నీ విమర్శలకు అతీతమని దీని అర్థం కాదు. బలమైన ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం అవసరం. అసలు సమస్య ఏమిటంటే, ప్రతిపక్షానికి "దర్బారీలు" కాదు, మరింత విశ్వసనీయమైన రాజకీయ వ్యూహం, పరిణతి చెందిన నాయకత్వం అవసరం. సీఈసీని తొలగించాలన్న రాహుల్ గాంధీ వాదన సహేతుకమైన రాజకీయ వైఖరే. కానీ 2014 నుంచి బీజేపీ అధికారంలో ఉండటానికి కారణం కేవలం "ఓటు చోరీ" మాత్రమేనన్న వాదనకు వచ్చేసరికి ఈ చర్చ బలహీనపడుతుంది. చరిత్ర మరింత సంక్లిష్టమైన చిత్రాన్ని చూపిస్తుంది. ఎమర్జెన్సీ సమయంలో డీకే బారువా చేసిన ప్రసిద్ధ ప్రకటన "ఇందిరే ఇండియా, ఇండియానే ఇందిర" ఇందుకు ఒక ఉదాహరణ. ఆనాటి ప్రతిపక్షం, సంస్థలపై, దర్యాప్తు సంస్థలపై కాంగ్రెస్ ప్రభుత్వాలు అధిక నియంత్రణ చెలాయిస్తున్నాయని ఆరోపించింది. కాబట్టి ఈ ప్రశ్న రెండు వైపులా వర్తిస్తుంది. ఈరోజు సంస్థాగత స్వతంత్రత ముఖ్యమైతే, అప్పుడు కూడా అది అంతే ముఖ్యమైనది. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలలో బీజేపీ గణనీయమైన ఓటమిని చవిచూసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో దాని సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది, అయినప్పటికీ మిత్రపక్షాలతో కలిసి తిరిగి అధికారంలోకి వచ్చింది.

ఎన్నికల రాజకీయాలు ఎప్పటికీ శాశ్వతం కావు. తన ఓటు వాటాను తగినంత విస్తృత ఎన్నికల ఆదేశంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ ఇబ్బంది పడుతోంది. దీనికి కారణం ఓటర్లతో అనుసంధానం కావడం, క్షేత్రస్థాయిలో సంఘటితం కావడం, ప్రజా అసంతృప్తిని ఎన్నికల మద్దతుగా మార్చుకోవడంలో ఉన్న సామర్థ్యమే అసలు సవాలు. సాంకేతికత రాజకీయాలకు సహాయపడగలదు, కానీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు రాజకీయ సంఘటనను భర్తీ చేయలేవు.

క్షేత్రస్థాయి రాజకీయాలను ఔట్‌సోర్స్ చేయలేం. రాహుల్ గాంధీ నిర్వహించిన 'భారత్ జోడో యాత్ర' ఒక పెద్ద రాజకీయ కసరత్తే, కానీ ఆ సమీకరణ కాంగ్రెస్‌కు నిలకడైన సంస్థాగత బలంగా ఎంతమేరకు మారిందన్నదే ఎన్నికల ప్రశ్నగా మిగిలిపోయింది. యాత్ర తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను కాంగ్రెస్ కోల్పోయింది. దీని నుంచి వచ్చే విస్తృత పాఠం స్పష్టం, ఎన్నికల రాజకీయాలకు కేవలం ప్రచారాలు సరిపోవు, సంస్థ, వ్యూహం, నిరంతర క్షేత్రస్థాయి భాగస్వామ్యం అవసరం. అన్నింటికీ మించి ఓటర్లు ముఖ్యం. సంస్థలు అంతకంటే ఎక్కువ ముఖ్యం. అందుకే, తన విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తుతున్న సమయంలో ఎన్నికల సంఘం సమాచార శూన్యతను భరించలేదు. ఒక రాజ్యాంగ సంస్థ మౌనం ద్వారా బలపడదు. పారదర్శకత ద్వారా, వాస్తవాల ద్వారా, తన నిర్ణయాలు పరిశీలనను తట్టుకోగలవన్న విశ్వాసం ద్వారానే బలపడుతుంది. మౌనం కొన్నిసార్లు రాజకీయ వ్యూహం కావచ్చు. కానీ ఒక సంస్థపై ప్రశ్నలు తలెత్తినప్పుడు, స్పష్టతే మెరుగైన వ్యూహం. ప్రజాస్వామ్యంలో నమ్మకం అనేది ఒకసారి కోల్పోతే, దాన్ని తిరిగి నిర్మించుకోవడం చాలా కష్టం. అందుకే, ఆలస్యం కాకముందే ఎన్నికల సంఘం స్పష్టతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

### పనికొచ్చే పలుకు



## నిలకడే.. నిజమైన పవర్

స్క్రోలింగ్ చేస్తున్నప్పుడు మీకో రీల్ కనిపిస్తుంది. ఎవరో ఒక ఏడాదిలోనే కోటీశ్వరుడు అయ్యాడని, మరొకరు మూణ్నెళ్లలోనే సిక్స్ ప్యాక్ సాధించారని. ఈ ఓవర్‌నైట్ సక్సెస్ కథలు చూసిన ప్రతిసారీ, మనలో ఏదో అసంతృప్తి. "నేను చేస్తున్నది సరిపోతుందా? ఇంకా ఎందుకు ఫలితం రావట్లేదు?" అనే ప్రశ్నలు. కానీ నిజం చెప్పాలంటే, ఆ రీల్స్‌లో కనిపించని ఒక వాస్తవం ఉంది. ఆ కోటీశ్వరుడు రాత్రికి రాత్రే పుట్టుకురాలేదు, ఆ సిక్స్ ప్యాక్ వెనుక వందలాది జిమ్ సెషన్లు, వదిలేయాలనుకున్న క్షణాలు దాగి ఉన్నాయి. జీవితంలో నిజంగా నిలబడే విజయాలన్నీ, ఏదోక షార్ట్‌కట్ వల్ల కాదు, నిలకడగా శ్రమించడం వల్లే వస్తాయి.

ఇక్కడే మనం చేసే అతిపెద్ద తప్పు ఏమిటంటే, "కన్సిస్టెన్సీ" అనే మాట వినగానే బోరింగ్‌గా, పాతచింతకాయ పచ్చడి సలహాలా అనిపించడం. కానీ దీన్ని కొంచెం వేరేలా ఆలోచిద్దాం. మీరు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యే ఏ క్రియేటర్ అయినా తీసుకోండి, వాళ్లు వైరల్ అయిన ఆ ఒక్క వీడియో వెనుక, ఎవరూ చూడని వంద ఫ్లాప్ వీడియోలుంటాయి. తేడా ఏమిటంటే, వాళ్లు ఆ ఫ్లాప్ వీడియో తర్వాత పోస్ట్ చేయడం ఆపలేదు. అదే అసలైన సీక్రెట్. సగం దూరంలో ప్రయత్నాన్ని ఆపేస్తే, ఆ దూరం ఎప్పటికీ దూరంగానే మిగిలిపోతుంది. లక్ష్యానికి కేవలం ఒక్క అడుగు దూరంలో ఆగిపోయినా, పది అడుగుల దూరంలో ఆగిపోయినా.. ఫలితం ఒక్కటే, మీరు గమ్యాన్ని చేరుకోలేదు.

మనం జీవిస్తున్న ఈ కాలం ప్రత్యేకమైనది. ఇన్‌స్టంట్ నూడుల్స్ నుంచి ఇన్‌స్టంట్ మెసేజింగ్ దాకా, ప్రతిదీ వేగంగా జరగాలని కోరుకుంటున్న తరం మనది. ఈ వేగం మంచిదే, కానీ కొన్ని విషయాలు మాత్రం సమయం తీసుకుంటాయి. స్కిల్ నేర్చుకోవడం, సంబంధాలు నిర్మించుకోవడం, ఒక కెరీర్‌ను నిలబెట్టుకోవడం –ఇవేవీ మైక్రోవేవ్‌లో వేడి చేసినట్టు క్షణాల్లో జరిగిపోవు. జీవితం మీపై విసిరే సవాళ్లు కూడా ఇలాగే ఉంటాయి. కొన్నిసార్లు ప్లాన్ చేసినట్టు జరగవు, కొన్నిసార్లు మీరు అనుకున్న దారి మూసుకుపోతుంది. అలాంటప్పుడు వెనక్కి తగ్గకుండా, పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ముందుకు సాగడమే అసలైన నైపుణ్యం. ఇది "ఫ్లెక్సిబిలిటీ" అనే మాటకు నిజమైన అర్థం. మీ లక్ష్యాన్ని మార్చుకోకుండా, దానికి చేరుకునే మార్గాన్ని మార్చుకోవడం.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం చెప్పాలి. ఈ "ఆట"లో మీరు రోజూ గెలవాల్సిన అవసరం లేదు. ఒక్క రోజు వర్కౌట్ మిస్ అయినా, ఒక్క రోజు చదువుకోకపోయినా, ఒక్క రోజు ప్లాన్ ప్రకారం జరగకపోయినా.. అది మీ ప్రయాణాన్ని ఆపేయదు. అసలైన ప్రమాదం ఏమిటంటే, ఆ ఒక్క రోజు మిస్ అయినందుకు గిల్టీగా ఫీలై, పూర్తిగా వదిలేయడం. ఫిట్‌నెస్ ట్రైనర్లు చెప్పే ఒక సూత్రం ఉంది, "నెవర్ మిస్ ట్వైస్" (వరుసగా రెండోసారి మిస్ చేయకు). ఒకరోజు తప్పిపోవడం మామూలే, కానీ దాన్ని అలవాటుగా మార్చుకోకపోవడమే ముఖ్యం. ఈ ఆటలో నుంచి తప్పుకోకుండా, ఎన్నిసార్లు తడబడినా మళ్లీ నిలబడి పోరాడటమే అత్యంత కీలకమైన విషయం. ఎందుకంటే, ఆట మధ్యలో వదిలేసినవాడు ఎప్పటికీ ఓడిపోయినవాడిగానే మిగిలిపోతాడు. కానీ ఆటలో ఉన్నవాడికి ఎప్పటికైనా గెలిచే అవకాశం ఉంటుంది.

కాబట్టి, తదుపరిసారి మీకు అలసట అనిపించినప్పుడు, ఫలితాలు కనిపించడం లేదని నిరుత్సాహం కలిగినప్పుడు, ఒక్క విషయం గుర్తుంచుకోండి. మీరు చేస్తున్న ప్రతి చిన్న ప్రయత్నం, కనిపించకపోయినా, ఎక్కడో లెక్కకు వస్తూనే ఉంటుంది. వైరల్ మూమెంట్ల వెనుక కనిపించని కష్టం ఎంత ఉందో, మీ నిశ్శబ్ద నిలకడ వెనుకా అంతే బలం ఉంటుంది. రేపటి మీ విజయం, ఇవాళ మీరు ఆపకుండా వేసిన ఆ ఒక్క అడుగులోనే దాగుంది.

## సుంకాల సంకటం.. దారేది?



అమెరికా కాంగ్రెస్ సెప్టెంబర్ 16న 'లిండ్సే ఓ. గ్రాహం రష్యా–ఇరాన్ ఆంక్షల చట్టం'ను ఆమోదించింది. ఇంతకుముందే ఆగస్టు 7న ఈ బిల్లుకు సెనేట్ భారీ మెజారిటీతో ఆమోదముద్ర వేసింది. తాజాగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడంతో ఇది చట్టంగా మారింది. దీంతో భారత్‌పై వంద శాతం సుంకాలు విధించే అధికారం ట్రంప్‌కు దక్కింది. "భారత్, చైనా తమ వైఖరి మార్చుకోవాలి, ఇతరుల నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేయాలి" అని ఆంక్షల చట్టం ఆమోదం పొందిన తర్వాత డెమొక్రటిక్ ఎంపీ రిచర్డ్ బ్లూమెంథాల్ బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ సుంకాలను ఎప్పుడు, ఎలా విధించాలో నిర్ణయించే విస్తృతాధికారం ఈ చట్టం ద్వారా ట్రంప్‌కు లభించింది. అయితే అమెరికా దిగుమతి చేసుకుంటున్న భారతీయ వస్తువులపై సుంకాలు విధిస్తారో లేదో ఇప్పటికైతే స్పష్టత లేదు. రష్యాతో వాణిజ్య ఒప్పందాల అవకాశాలను ట్రంప్ ప్రభుత్వం కూడా అన్వేషిస్తున్న తరుణంలో, ఈ చట్టం భారత్‌వంటి దేశాలపై ఒత్తిడి పెంచేందుకు ట్రంప్‌కు ఓ ఆయుధంలా మారొచ్చు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో 2026 ఆగస్టు వరకు చైనా తర్వాత భారత్ రెండోస్థానంలో ఉంది. దీంతో అమెరికా సుంకాలకు ఈ రెండు ఆసియా దేశాలు ఎక్కువగా ప్రభావితం కావచ్చు. డిసెంబర్ 2022 –ఆగస్టు 2026 మధ్య రష్యా ముడి చమురు మొత్తం కొనుగోళ్లలో చైనా వాటా 50 శాతం, భారత్ వాటా 37 శాతంగా ఉంది. బిల్లు ఆమోదం పొందిన తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పైనే ఈ బిల్లు ప్రభావం చూపుతుందనే విషయాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొంది.

జులై 2026 గణాంకాల ప్రకారం భారత్ ముడి చమురు దిగుమతుల్లో 51 శాతం రష్యా నుంచి వస్తున్నవే. హర్మూజ్ జలసంధి నుంచి రాకపోకలకు అంతరాయం ఏర్పడిన వేళ, రష్యాపై ఆధారపడటాన్ని నెల రోజుల్లోనే తగ్గించుకోవడం భారత్‌కు కష్టమే. రష్యానుంచి ఎప్పటిలాగానే చమురు దిగుమతులు కొనసాగిస్తే ట్రంప్ సుంకాల భారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. పోనీ సుంకాల నుంచి బయటపడేందుకు రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకుంటే, అమెరికా ఒత్తిడికి తలొగ్గిందనే అభిప్రాయం వ్యక్తమయ్యే అవకాశం ఉంది. హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటం, ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు మించి ఉన్న ఈ పరిస్థితుల్లో, కొత్త సరఫరాదారులను వెతకడం భారత్‌కు ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా మారుతుంది. భారత్ ఎగుమతులపై అమెరికా వంద శాతం సుంకాలు వేస్తే అది మరో పెద్ద దెబ్బ అవుతుంది. ఇప్పుడు ఎగుమతవుతున్న వస్తువుల ధరలు అమెరికాలో రెట్టింపవుతాయి, దీంతో చాలా ఉత్పత్తులు వాణిజ్యపరమైన పోటీని తట్టుకోలేవు. ఒకవేళ ఎవరైనా అమెరికన్ దిగుమతిదారు భారత్ నుంచి 20 డాలర్ల విలువైన దుస్తులను కొనుగోలు చేస్తే, వంద శాతం టారిఫ్ కారణంగా సరిహద్దు వద్దే అదనంగా మరో 20 డాలర్ల రుసుము పడవచ్చు. ఆ తర్వాత వాటికి దేశీయ రవాణా, రిటైల్ మార్జిన్స్, ఇతర పన్నులు కలుస్తాయి. అప్పుడు తక్కువ సుంకం ఉన్న దేశం దిగుమతి చేసే అదే వస్తువుతో భారత్ పోటీ పడాల్సి వస్తుంది. దీంతో తక్షణ ప్రభావం భారతీయ ఎగుమతిదారులు, ఉద్యోగులపై పడుతుంది.

ఈ నేపథ్యంలో భారత్ ఏం చేయాలన్నది కీలక ప్రశ్న. అసమానమైన ద్వైపాక్షిక ఒప్పందంలో మార్పులకు, రష్యా చమురు కొనుగోలు విషయంలో మినహాయింపుల కోసం భారత్ డిమాండ్ చేయవచ్చని ఢిల్లీకి చెందిన గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) డైరెక్టర్ అజయ్ శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు. "తాత్కాలిక సుంకాల ఉపశమనం కోసం భారత్ వెనక్కి తగ్గకూడదు, ఇంధన భద్రత విషయంలో రాజీ పడకూడదు. యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియా వంటి కీలక భాగస్వాములతో వాణిజ్య ఒప్పందం చేసుకున్న తర్వాత కూడా అమెరికా సుంకాలు విధించింది. ఇంధన విధానాన్ని నిర్దేశించేలా అమెరికా దిగే సుంకాల బెదిరింపులకు భారత్ తలొగ్గకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. తక్కువ ధరకు లభించిన రష్యా ముడి చమురు, భారత్ చమురు దిగుమతి ఖర్చు తగ్గించడానికి, ఇంధన భద్రత బలోపేతానికి, ద్రవ్యోల్బణ నియంత్రణకు సహాయపడింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతంగా నమోదైంది. అమెరికా భారత్‌కు అతిపెద్ద ఎగుమతి మార్కెట్. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 87 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అమెరికాకు ఎగుమతి చేసింది, ఇది మొత్తం 438 బిలియన్ డాలర్ల ఎగుమతుల్లో 20 శాతానికి సమానం. రష్యా చమురును భారత్ కంటే చైనా ఎక్కువగా కొనుగోలు చేస్తుంది. ఆ దేశం కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తుంది. మరి భారత్‌పై ఒత్తిడి తెచ్చినట్టే చైనాపై అదే తరహా ఒత్తిడి తెస్తుందా? అన్నది చాలా ముఖ్యమైన ప్రశ్న.

వాణిజ్యపరంగా అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్ యత్నిస్తోంది. దీనికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలే మార్గం. అయితే అవి రాత్రికి రాత్రే అమెరికా మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా మారలేవు. భారత్–యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం జులై 15, 2026 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం భారత్ ఎగుమతుల్లో 99 శాతం ఎలాంటి సుంకాలు లేకుండానే యూకేలోకి ప్రవేశిస్తాయి. భారత్–ఒమన్ వాణిజ్య ఒప్పందం కూడా అమల్లోకి వచ్చింది, 98.08 శాతం ఎగుమతులకు సుంకాలు లేకుండానే ఒమన్ ప్రవేశం కల్పించింది. భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అక్టోబర్ 20నుంచి అమల్లోకి రానుంది. మరోవైపు జనవరిలో భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. దీని ప్రకారం భారత్ ఎగుమతుల్లో 99.5 శాతాన్ని సుంకాలు లేకుండా అనుమతి ఇస్తుంది. ఈ ఒప్పందాలు అమెరికా మార్కెట్‌కు ప్రత్యామ్నాయాలు కాలేవు, కానీ ఇతర ప్రధాన మార్కెట్లలోకి ప్రవేశించే ఖర్చును తగ్గించగలవు. సుంకాల మినహాయింపు మాత్రమే ఈ మార్కెట్లలోకి ప్రవేశాన్ని కల్పించలేదు. భారత్ ఎగుమతిదారులు రవాణా, సరఫరా వ్యవస్థపై పెట్టుబడులు పెట్టాలి, సాంకేతిక, ఉత్పత్తి ప్రమాణాలను పాటించాలి, తమ డిజైన్లను సవరించుకోవాలి, పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకోవాలి. "ఎగుమతి మార్కెట్ విస్తరణకు ఒక పరిమితి ఉంటుంది. ఒక సంస్థ అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి 60 శాతం ఎగుమతిని అక్కడ తగ్గించి యూరప్‌లో 60 శాతం పెంచిందని అనుకుంటే, ఇక్కడ భౌగోళికంగా విస్తరించినట్టు అవుతుందే కానీ, వ్యూహాత్మకంగా చేసినట్టు కాదు. మార్కెట్లను విస్తరించాలంటే వినియోగదారుల సంఖ్యను పెంచుకోవాలి" అని అజయ్ శ్రీవాస్తవ చెప్పారు. మొత్తంగా చూస్తే, ఇంధన భద్రతను కాపాడుకుంటూనే, మార్కెట్ వైవిధ్యీకరణను వేగవంతం చేయడం, దృఢమైన దౌత్యనీతితో అమెరికాతో సంభాషణలు కొనసాగించడమే భారత్ ముందున్న సమతుల్య మార్గం. ■



ఒక కొత్త టీమ్‌లో చేరిన ఉద్యోగి, తన ఐడియా తప్పుగా అనిపిస్తుందేమోనని, అందరూ నవ్వుతారేమోనని భయపడి నోరు మెదపడు. కానీ నిజానికి, ఆ ఐడియానే మీటింగ్‌ను మలుపు తిప్పే అవకాశం ఉండొచ్చు. ఇతరులు ఏమనుకుంటారో అన్న భయంతో మాట్లాడకుండా ఉండిపోతే, మీ విలువైన ఆలోచన అలాగే మిగిలిపోతుంది. ఇతరుల అభిప్రాయాలను వినండి, గౌరవించండి - కానీ వాటి ముందు మీ గొంతును తగ్గించుకోకండి. మీకు అనిపించింది నిర్భయంగా చెప్పండి, ఫలితం ఏదైనా సరే.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## చేతికి దొరికిన చరిత్ర!!



ఒక్క మెటల్ డిటెక్టర్ పట్టుకుని షికారుకెళ్తే, ఏకంగా చరిత్రే చేతికి దొరికితే? ఫిన్లాండ్‌కు చెందిన కల్లె లప్పినెన్‌కు సెప్టెంబర్ 3న సరిగ్గా ఇదే జరిగింది! హెల్సింకికి 105 మైళ్ల దూరంలోని సిస్మో గ్రామంలో ఆయనకు 4,000కు పైగా వెండి నాణేలు, వెండి కంకణం, ఇతర ఆభరణాలతో కూడిన భారీ నిధి లభించింది. ఇది ఫిన్లాండ్ చరిత్రలోనే అతిపెద్ద వైకింగ్ యుగం నిధి రికార్డు! స్వీడన్, బ్రిటన్, జర్మనీనుంచే కాక, నేటి టర్కీ, ఇరాన్ ప్రాంతాల నాణేలు కూడా ఇందులో ఉండటం విశేషం. మొత్తం బరువు దాదాపు 10 పౌండ్లు, కాలం 1000–1050 ఏడీ మధ్యదని అంచనా. దీన్ని నిపుణులు 'డబుల్ హోర్డ్' అని పిలుస్తుండగా, తనకే ఆశ్చర్యం కలిగించే స్థాయిలో ఉందని పురావస్తు శాస్త్రవేత్త ఎస్కో టిక్కలా చెప్పారు. నిజంగా అదృష్టమంటే ఇదే కదా!

# ముక్కు సమస్యలతో గురక



మొదట్లో గురక మామూలు సమస్యగానే, ఏమీ హాని చేయదనే అనిపిస్తుంది. రాత్రానూ నిద్ర అస్తవ్యస్తం కావటం, పక్కన పడుకునేవారికి ఇబ్బంది కలిగించటం వంటి వాటికి దారితీస్తుంది. నిద్ర పోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆగిపోవటం (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా) వంటి తీవ్ర జబ్బులకూ ఇది సంకేతం కావొచ్చు. చాలామంది గురకకు గొంతే కారణమని అనుకుంటుంటారు. కానీ అసలు సమస్య తరచూ ముక్కు నుంచే మొదలవుతుండటం గమనార్హం. ఇంతకీ ముక్కు సమస్యలు గురకకు ఎలా దారితీస్తాయి?

శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లే గాలి ప్రవాహానికి ముక్కే సింహద్వారం. ఇది గాలిని వడగడుతుంది. దానికి తేమను జోడిస్తుంది. నిద్ర పోతున్నప్పుడు సాఫీగా శ్వాస తీసుకోవటానికి తోడ్పడుతుంది. ఇంతటి కీలకమైన నాసికా మార్గంలో అడ్డంకులు ఏర్పడితే? బలవంతంగా నోటితోనే శ్వాస తీసుకోవాల్సి వస్తుంది. ఇది గురకకు దారితీస్తుంది. దీనికి కారణమయ్యే కొన్ని ముక్కు సమస్యలు ఇవిగో..

దూలం వంగటం: ముక్కు దూలం పక్కకు ఒంగినా, అడ్డదిడ్డంగా సాగినా ఒక వైపు లేదా రెండు వైపుల నుంచి గాలి ప్రవాహం తగ్గుతుంది. దీంతో ముక్కు ద్వారా.. ముఖ్యంగా రాత్రిపూట శ్వాస తీసుకోవటం కష్టమవుతుంది. అప్పుడు గత్యంతరం లేక నోటితో శ్వాస తీసుకోవటం మొదలవుతుంది. టర్బినేట్లు ఉబ్బటం: ముక్కు లోపల గాలిని వడపోయటానికి టర్బినేట్లనే చిన్న నిర్మాణాలు ఉంటాయి. అలర్జీ, ఇన్‌ఫెక్షన్ల మూలంగా ఇవి ఉబ్బినప్పుడు ముక్కు దిబ్బడకు దారితీస్తుంది. దీర్ఘకాల సైనసైటిస్: ముక్కు పక్కలుండే గాలి గదులు (సైనస్) దీర్ఘకాలంగా వాచినట్టయితే జిగురుద్రవం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి, ముక్కు దిబ్బడకు దారితీస్తుంది. ఇది శ్వాస తీరును దెబ్బతీయటమే కాదు.. లోపల ఒత్తిడినీ సృష్టిస్తుంది. నిద్ర పోతున్నప్పుడు శ్వాస తీసుకోవటం మరింత కష్టమవుతుంది. ముక్కు అలర్జీ: ఇది ముక్కులోపలి కణజాలం ఉబ్బేలా చేస్తుంది. దీంతో తుమ్ములు, ముక్కుదిబ్బడ బాగా ఇబ్బంది పెడతాయి. మరోవైపు రోగనిరోధక ప్రతిస్పందనలో భాగంగా తలెత్తే వాపుప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉండటం వల్ల గాలి సరిగా ఆడదు. ఇది రాత్రిపూట శ్వాస సమస్యలకు కారణమవుతుంది. కవాటం జారటం: ముక్కు లోపలి మార్గం సన్నబడే చోట ఉండే కణజాలం కవాటంలా పనిచేస్తుంటుంది. ఇది బలహీనపడి, కిందికి జారితే శ్వాస తీసుకోవటం కష్టమవుతుంది. దీంతో గాలి ప్రవాహం గణనీయంగా తగ్గుతుంది. నిశితంగా పరిశీలిస్తే తప్ప కవాటం జారిన సంగతి తెలియదు.

**చిక్కు ఇలా**

ఇలాంటి ముక్కు సమస్యలన్నీ నోటితో గాలి తీసుకునేలా చేసేవే. నిద్రపోతున్నప్పుడు నోటితో శ్వాస తీసుకుంటుంటే శ్వాస మార్గంలో రకరకాల మార్పులు సంభవిస్తుంటాయి.

సహజంగానే నాలుక వెనక్కి పడిపోతుంది. ముఖ్యంగా గొంతుకు అడ్డం పడుతుంది.

గాలి ప్రవహిస్తున్నకొద్దీ మృదువైన అంగిలి కంపించటం మొదలెడుతుంది.

శ్వాస మార్గం సన్నబడుతుంది, నిద్రపోతున్నప్పుడు స్థిరత్వం కోల్పోతుంది.

ఇవన్నీ గురక శబ్దం పుట్టుకొచ్చేలా చేస్తాయి. అంటే గొంతు నుంచి చప్పుడు వచ్చినప్పటికీ దానికి మూలం తరచూ ముక్కు దిబ్బడే కారణమవుతుందన్నమాట. ఇలాంటి పరిస్థితుల్లో ముక్కు సమస్యలకు చికిత్స తీసుకుంటే గురక కూడా తగ్గుతుంది.

# పైల్స్ ఉన్నోళ్లు దోశ గింజలు తింటే.. ఎంత మంచిదో తెలుసా



మీరు ఇంతకు ముందు దోసకాయ గింజలు తిన్నారా? చాలా మందికి తెలియని ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ విత్తనాలలో అనేక రకాలైన ఆరోగ్యానికి సహాయపడే కారకాలున్నాయి. దీనిలో ఫైబర్ కలిగి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. అయితే ఫైల్స్ సమస్యతో బాధపడే వారికి ఈ దోసకాయ గింజలను తినడం ఎంత వరకు మంచిదో ఇప్పుడు చూద్దాం.

**పేగు కదలికను వేగవంతం చేస్తాయి**

దోసకాయ గింజలు ప్రేగు కదలికను వేగవంతం చేస్తాయి. వాస్తవానికి, ఇందులో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపులోని నీటిని గ్రహిస్తుంది, మలానికి అదనపు మొత్తాన్ని జోడించడం ద్వారా ప్రేగు కదలికను వేగవంతం చేస్తుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. ఫైల్స్ లక్షణాలను తగ్గిస్తుంది. నొప్పి, పేగు కదలికలలో ఉబ్బరం వంటివి కూడా తగ్గిస్తుంది.

**భేదిమందులా పనిచేస్తాయి**

దోసకాయ గింజలు భేదిమందులా పనిచేస్తాయి. అంటే పొట్టలోని మలాన్ని పలుచన చేసి సులభంగా బయటకు తీయడంలో సహాయపడుతుంది. ఈ విత్తనాలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ప్రేగు కదలికలను సులభతరం చేస్తాయి, కడుపుని శుభ్రపరచడంలో సహాయపడతాయి.

**దోసకాయ గింజలను ఎలా ఉపయోగించాలి**

దోసకాయ గింజలను అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. ముందుగా, మీరు ఈ విత్తనాలను చూర్ణం చేయాలి. వాటిని నీటిలో వేసి ఒక

# పూదీనా మఖానా మ్యాంగో షేక్ టేస్ట్‌కు టేస్ట్..ఆరోగ్యానికి ఆరోగ్యం..

పండ్లల్లో రారాజు మామిడిపండు. వేసవి కాలంలో మామిడి పండ్లు నోటిని ఊరిస్తాయి. మ్యాంగ్ ను చూసి టెంప్ట్ అవ్వని వాళ్లు ఉండరంటే అతిశయోక్తికాదు. కొందరైతే మామిడి పండ్లు జుర్రుకుంటూ తినేస్తుంటారు. మరికొందరు పండ్లను జ్యూస్ లుగా చేసుకుని మామిడి టేస్ట్ ను ఎంజాయ్ చేస్తారు. ఇంకొందరు.. మ్యాంగో షేక్ ను ఆస్వాదిస్తారు. సాధారణంగా మ్యాంగో షేక్ ను పాలతో తయారు చేస్తారు. కానీ పాలకు బదులుగా పెరుగుతో మ్యాంగో షేక్ ను ఎలా తయారు చేస్తారో..పెరుగుతో తయారు చేసిన మ్యాంగో షేక్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

**పుదీనా మఖానా మ్యాంగో షేక్ ఎలా తయారు చేయాలంటే..**

మామిడి షేక్ చేయడానికి పెరుగు, మఖానా, చక్కెర, మామిడిపండ్లు అవసరం. పెరుగులో మామిడిపండు ముక్కలు వేసి మిక్సీ పట్టాలి. మఖానాను ముందుగా నీళ్లలో నానబెట్టాలి. నానబెట్టిన మఖానా బాగా నానిన తర్వాత వాటికి కొన్ని నీటిని కలపాలి. పైన పుదీనా ఆకులు, పంచదార, నల్ల ఉప్పు లేదా ఉప్పు వేయాలి. వీటన్నింటినీ కలిపి మిక్సీ చేస్తే మ్యాంగో షేక్ రెడీ.



**పుదీనా మఖానా మామిడి షేక్ వల్ల ప్రయోజనాలు:**

**ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది**

పుదీనా మఖానా మ్యాంగో షేక్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. జీర్ణక్రియ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మ్యాంగో షేక్ పొట్టను శుభ్రం చేయడంతో పాటు బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ కోసం ఖచ్చితంగా మ్యాంగో షేక్ తాగండి.

**ఈ మాంగోషేక్ ప్రోబయోటిక్**

మ్యాంగో షేక్ ప్రోబయోటిక్స్‌తో నిండి ఉంటుంది. ఆరోగ్యానికి అనేక విధాలుగా పని చేస్తుంది. మ్యాంగో షేక్లో పెరుగును కలపడం ద్వారా ప్రోబయోటిక్, గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది.

# బొప్పాయిని తిన్నతర్వాత వీటిని తింటే.. ఆస్పత్రి పాలవడం ఖాయం



బొప్పాయిలో పాపైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పొట్టలోని పొరను ఆరోగ్యంగా ఉంచుతుంది, అనేక చర్మ సమస్యలను నయం చేస్తుంది. దాంతో పాటు కడుపుని చల్లబరచడంతో పాటు, మలబద్ధకం, పైల్స్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అయితే బొప్పాయి తిన్న తర్వాత తప్పక నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి. అవి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.

**బొప్పాయి తిన్న తర్వాత ఏం తినకూడదు:**

**1. బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగొచ్చా..?**

బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగడం మానుకోవాలి. ఎందుకంటే బొప్పాయి, పాలు రెండూ కలిసి మిమ్మల్ని మలబద్ధకం లేదా కడుపు నొప్పికి గురి చేస్తాయి. ఇది ఆకస్మిక అజీర్ణం, ఉబ్బరం, విరేచనాలకు కారణమవుతుంది. కాబట్టి బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగడం మానేయాలి.

**2. బొప్పాయి తిన్న తర్వాత టీ తాగాలా?**

బొప్పాయి తిన్న తర్వాత టీ తాగడం వల్ల పాపైన్ ఎంజైమ్‌తో చర్య జరుపుతుంది. ఇది చాలా సమస్యలను కలిగిస్తుంది. దీంతో పాటు, టీ ఆకులలో కాటెచిన్లు ఉంటాయి. ఇవి పాపైన్ సమ్మేళనంతో కలిసి గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తుంది.

**3. బొప్పాయి తర్వాత గుడ్డు తినొచ్చా?**

బొప్పాయి తిన్న తర్వాత కోడిగుడ్లు తినడం వల్ల చాలా ఇబ్బందులు వస్తాయి. విటమిన్ సి, పాపైన్ ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉండే ఈ బొప్పాయిలో, ప్రోటీన్స్, ఒమేగా-3లో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండింటినీ ఒకేసారి తినడం వల్ల కడుపులో గందరగోళం ఏర్పడుతుంది. ఇది మిమ్మల్ని చాలా కాలం పాటు అనారోగ్యానికి గురి చేస్తుంది. అజీర్ణం, వికారం, మలబద్ధకం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది.

**4. బొప్పాయి తిన్న తర్వాత పెరుగు తినాలా?**

బొప్పాయి తిన్న తర్వాత పెరుగు తినడం వల్ల శారీరకంగా హాని కలుగుతుంది. కానీ ఆయుర్వేద దృక్కోణంలో, బొప్పాయి వేడిగా ఉంటుంది, పెరుగు చాలా చల్లగా ఉంటుంది. అందుకే వీటిని కలిపి తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, తలనొప్పి వంటి

# షాట్‌పుట్‌లో రజతం సాధించిన తేజిందర్‌పాల్ సింగ్: గుల్వీర్-యూనస్ 1500m ఫైనల్‌కు!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడలలో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనలతో పతకాల పంట పండిస్తున్నారు. తాజాగా ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లలో భారత్ మరోసారి తన సత్తా చాటింది. షాట్‌పుట్ విభాగంలో తేజిందర్‌పాల్ సింగ్ తూర్ రజత పతకం సాధించగా, స్ప్రింటర్ అనిమేష్ కుజుర్ 200 మీటర్ల ఫైనల్‌కు దూసుకెళ్లారు. అలాగే మిడిల్ డిస్టెన్స్ రన్నర్లు కూడా పతకం రేసులోకి దూసుకెళ్లారు.

**షాట్‌పుట్‌లో తేజిందర్‌పాల్ సింగ్ రజతం:**

పురుషుల షాట్‌పుట్ ఫైనల్‌లో భారత స్టార్ అథ్లెట్ తేజిందర్‌పాల్ సింగ్ తూర్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. తన ఐదో ప్రయత్నంలో 20.64 మీటర్ల దూరం విసిరి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఇరాన్‌కు చెందిన మొహమ్మద్‌రెజా తయేబిసే 20.81 మీటర్ల గేమ్స్ రికార్డు త్రోతో స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నారు. గతంలో 2018 జకార్తా, 2022 హాంగ్జౌ ఏషియన్ గేమ్స్‌లో వరుసగా స్వర్ణాలు గెలిచిన తూర్.. తాజాగా ఐచి-నగోయా గేమ్స్‌లో రజతం సాధించి ఆసియా వేదికపై తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకున్నాడు.

**1500 మీటర్లలో గుల్వీర్, యూనూస్ దూకుడు:**

పురుషుల 200 మీటర్ల సెమీఫైనల్-3లో భారత స్ప్రింటర్ అనిమేష్ కుజుర్ 20.81 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని రెండో స్థానంలో నిలవడంతో, ఫైనల్‌కు అర్హత సాధించారు. థాయ్‌లాండ్‌కు చెందిన పురిపోల్ బూన్సన్ 20.10 సెకన్లతో గేమ్స్ రికార్డు సృష్టించారు. అంతకుముందు 100 మీటర్ల ఫైనల్ రేసును కోల్పోయిన అనిమేష్, 200 మీటర్లలో అద్భుతమైన కంబ్యాక్ ఇచ్చి పతక రేసులో నిలిచారు. ఇక పురుషుల 1500 మీటర్ల ఈవెంట్‌లో భారత్‌కు మరో శుభవార్త అందగా.. హీట్-2లో గుల్వీర్ సింగ్ (3:45.79), హీట్-1లో యూనూస్ షా (3:45.77) తమ విభాగాల్లో మూడో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. ఎల్లుండి (సోమవారం, సెప్టెంబర్ 28) ఈ పతక పోరు జరగనుంది.

**కబడ్డీలోనూ గోల్డ్ మెడల్:**

ఇదిలా ఉండగా, ఈరోజు (సెప్టెంబర్ 26, శనివారం) జరిగిన పురుషుల కబడ్డీ ఫైనల్‌లో ఇరాన్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ అద్భుతమైన కంబ్యాక్‌తో 39--34 తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. తొలి అర్ధభాగంలో 17--18తో వెనుకబడినప్పటికీ, ఆ తర్వాత చెలరేగిపోయి భారత్ గోల్డ్ మెడల్‌ను సొంతం చేసుకుంది.

# తిరువనంతపురంలో రోహిత్ ఫ్యాన్స్ రచ్చ.. గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం బయట 50 అడుగుల కటౌట్!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ వర్సెస్ వెస్టిండీస్ తొలి వన్డే మ్యాచ్‌కు వేదికైన కేరళలోని తిరువనంతపురంలో క్రికెట్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంది. గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం పరిసరాలు ప్రస్తుతం క్రికెట్ అభిమానుల కోలాహలంతో పండగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. రేపు (సెప్టెంబర్ 27, ఆదివారం) జరగనున్న ఈ హైవోల్టేజ్ పోరు కోసం కేరళ ఫ్యాన్స్ ఘన స్వాగతం పలుకుతున్నారు. ముఖ్యంగా టీమిండియా స్టార్ ఓపెనర్, రోహిత్ శర్మపై తమ అభిమానాన్ని చాటుకుంటూ ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**రోహిత్ శర్మ 50 అడుగుల కటౌట్:**

ఇండియా వర్సెస్ విండీస్ మ్యాచ్ నేపథ్యంలో ఆల్ కేరళ రోహిత్ శర్మ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియం బయట ఏకంగా 50 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. అయితే కేరళ గడ్డపై రోహిత్ కు ఉన్న క్రేజ్ ఏపాటిదో ఈ కటౌట్ తో మరోసారి నిరూపించింది. తిరువనంతపురానికి తరలివస్తున్న క్రికెట్ లవర్స్, అభిమానులు ఈ భారీ కటౌట్ ఎదుట ఆగి

పండగ వాతావరణంలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియం:

కేరళలో ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు జరిగినప్పుడల్లా అభిమానులు భారీ బ్యానర్లు, కటౌట్లతో తమ అభిమాత్వాన్ని చాటుకోవడం ఆనవాయితీగా వస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాలు తిరిగి వన్డే జట్టులోకి అడుగు పెడుతుండటంతో ఈ మ్యాచ్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి. స్టేడియం బయట కనిపిస్తున్న ఈ కోలాహలం, అభిమానుల కేరింతలు మ్యాచ్‌లోని ఉత్సాహాన్ని మరింత పెంచుతున్నాయి. ఇరు జట్ల మధ్య రసవత్తర పోరుకు రంగం సిద్ధంకావడంతో తిరువనంతపురం క్రికెట్ మాయాజాలంలో మునిగిపోయింది.

# ఆసియా క్రీడలు: కబడ్డీలో భారత్ డబుల్ గోల్డ్.. ఇరాన్‌ను ఓడించి పురుషుల జట్టు స్వర్ణం కైవసం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత కబడ్డీ జట్లు స్వర్ణ పతకాలతో మెరిశాయి. నేడు జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్స్‌లో పురుషుల, మహిళల జట్లు రెండూ ఇరాన్‌ను ఓడించి తమ టైటిళ్లను విజయవంతంగా నిలబెట్టుకున్నాయి. దీంతో భారత కబడ్డీ ఒకే రోజు రెండు స్వర్ణాలను ఖాతాలో వేసుకుని సంబరాలు చేసుకుంది.పురుషుల ఫైనల్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. భారత జట్టు 40-34 తేడాతో ఇరాన్‌పై విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఒక దశలో ఇరు జట్ల స్కోర్లు 20-20తో సమంగా నిలిచాయంటే పోరు ఎంత తీవ్రంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే, కీలక సమయంలో పుంజుకున్న భారత క్రీడాకారులు ఇరాన్‌పై పైచేయి సాధించి విజయాన్ని అందుకున్నారు. వరుసగా ఏడుసార్లు స్వర్ణాలు గెలిచిన భారత పురుషుల జట్టు, 2018 జకార్తా గేమ్స్‌లో ఇరాన్ చేతిలో ఓడి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే, ఆ తర్వాత పుంజుకుని 2023లో టైటిల్ గెలిచి, ఇప్పుడు దాన్ని నిలబెట్టుకుని మరోసారి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.అంతకుముందు జరిగిన మహిళల ఫైనల్‌లో కూడా భారత జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఇరాన్‌పై 37-34 తేడాతో గెలిచి స్వర్ణం కైవసం చేసుకుంది. దీంతో రెండు విభాగాల్లోనూ ఇరాన్‌ను ఓడించి భారత్ డబుల్ గోల్డ్ సాధించినట్టయింది.




# నచ్చకపోయినా కొన్నిసార్లు రాజీ పడక తప్పదు!

గ్లామర్ ప్రపంచంలో వెలిగిపోయే తారల జీవితాలు బయట నుంచి రంగులమయంగా కనిపించినా? దాని వెనుక అనేక ఆర్థిక సవాళ్లు, వృత్తిపరమైన రాజీలు దాగి ఉంటాయనేది పచ్చి నిజం. మనకు నచ్చకపోయినా కొన్నిసార్లు పరిస్థితిని బట్టి రాజీ పడక తప్పదు అంటూ బాలీవుడ్ నటి ఫాతిమా సనా షేక్ చేసిన వ్యాఖ్యలు సంచంలనంగా మారాయి. తెరపై ఎన్ని వైవిధ్యమైన పాత్రలు పోషించినా? సినీ పరిశ్రమలోని ఆర్థిక వాస్తవాలు, పరిమితుల వల్ల నటీనటులు ఏమాత్రం ఇష్టం లేని ప్రాజెక్టులను కూడా చేయాల్సి వస్తుందని నిర్మొహమాటంగా వెల్లడించారు.



తమకంటూ సొంత ప్రాధాన్యతలు, కళాత్మక అభిరుచులు ఉన్నప్పటికీ జీవనోపాధి కోసమే నచ్చని పాత్రలను అంగీకరించాల్సి వస్తుందని ఫాతిమా ఓపెన్‌గా చెప్పారు. -మేము సంపన్న కుటుంబాల నుంచి రాలేదు. ప్రతి ఒక్కరికీ డబ్బు అవసరం ఉంటుంది. కేవలం నటులమే తప్ప సినిమాలకు కోట్లు ఖర్చుపెట్టే నిర్మాతులం కాదు- అంటూ సినీ రంగానికి సంబంధించిన ఆర్థిక చేదు నిజాలను బయటపెట్టారు. చేతిలో ఉన్న తక్కువ



అవకాశాల్లోనే ఉత్తమమైనదాన్ని ఎంచుకుంటూ ముందడుగు వేయక తప్పదని, పరిశ్రమలో టైమింగ్ వరుస విజయాలే అవకాశాల సంఖ్యను నిర్ణయిస్తాయన్నారు.హిందీ చిత్ర పరిశ్రమలో మహిళా నటీమణులకు లభించే పాత్రల పరిమితుల గురించి కూడా ఫాతిమా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పురుష నటులకు నటనలోని పూర్తి స్థాయి నైపుణ్యాన్ని చూపించడానికి అనేక అవకాశాలు దక్కుతాయని, కానీ మహిళల విషయానికి వచ్చేసరికి లోతైన, విభిన్నమైన కోణాలున్న పాత్రలు చాలా అరుదుగా లభిస్తాయన్నారు. సినిమా అనేది సమాజానికి ప్రతిబింబమని పేర్కొంటూ సమాజంలో ఉన్నట్లే సినిమాల్లోనూ లింగ ఆధారిత పాత్రల పరిమితులు స్పష్టంగా ఉంటాయని విశ్లేషించారు.

సినిమాల్లో మహిళా పాత్రలను చిత్రీకరించే తీరుపై మాట్లాడిన ఫాతిమా నెగెటివ్ లేదా కాంప్లెక్స్ ఛాయలున్న పాత్రల విషయంలో పరిశ్రమ ఇంకా పాత మూస ధోరణుల్లోనే ఉండిపోయిందని అభిప్రాయపడ్డారు. పురుషులకు లభించినట్లుగా సంక్లిష్టమైన, గందరగోళంతో కూడిన సాధారణ మహిళా పాత్రలను హుందాగా చూపించే స్థాయికి బాలీవుడ్ ఇంకా చేరుకోలేదన్నారు. నలుపు-తెలుపుల మధ్య ఉండే సాధారణ మానవ స్వభావాన్ని మహిళా పాత్రల్లో ఆవిష్కరించే ప్రయత్నాలు మరింత ఎక్కువగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఫాతిమా షనా షేక్ తాజా ప్రాజెక్టు విషయానికి వస్తే జియోహాట్‌స్టార్‌లో ప్రసారమవుతున్న -హుంకార్-వెబ్ సిరీస్‌లో ఫాతిమా ఏసీపీ జస్లీన్ సింగ్ సోయిన్ అనే పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా నటించారు. ఒక ఆధ్యాత్మిక గురువుపై పాఠశాల విద్యార్థిని చేసే లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో సిరీస్ కథాంశం సాగుతుంది. ఈ కేసును నిర్భయంగా దర్యాప్తు చేసే పోలీస్ అధికారిగా ఫాతిమా నటనకు విశేష ప్రశంసలు దక్కుతున్నాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965